CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 52 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట బుధవారం 29 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 52 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA WED 29 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను..


### పవన్ కల్యాణ్ తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష



- ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు
- అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం
- డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచన
- ఇప్పటికే 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగినట్లు అంచనా
- రహదారులకు అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

పెన్ పవర్ డెస్క్:బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరంవైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. తుపాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులను, అధికారులను

వివరాలు 2లో..




# ఏపీని వణికిస్తున్న మొంథా తుపాను..

### అరకు ఘాట్‌లో వరద బీభత్సం, ప్రకాశం జిల్లాలో కొట్టుకుపోయిన కారు

- మొంథా తుపాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- అల్లూరి జిల్లాలో అరకు ఘాట్ రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరద
- సుంకరమెట్ట వద్ద వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- ప్రకాశం జిల్లాలో ఉప్పొంగిన వాగులో కొట్టుకుపోయిన కారు
- డ్రైవర్ సురక్షితంగా బయటపడటంతో తప్పిన ప్రాణనష్టం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:కాకినాడ–మచిలీపట్నం మధ్య మొంథా తుపాను తీరం దాటే ప్రక్రియ మొదలైంది. తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. కుండపోత వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో జనజీవనం స్తంభించిపోయింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరకు ఘాట్ రోడ్డుపై వరద నీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండగా, ప్రకాశం జిల్లాలో ఓ కారు వాగులో కొట్టుకుపోయింది.

**అరకు ఘాట్‌పై నిలిచిన రాకపోకలు**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏజెన్సీ ప్రాంతం తడిసి ముద్దయింది. వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో అరకు వ్యాలీ–విశాఖపట్నం మధ్య ఘాట్ రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా సుంకరమెట్ట కాఫీ తోటలు, అనంతగిరి మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్డుపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాణాలను పణంగా పెట్టి కొందరు వాహనదారులు రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అధికారులు అప్రమత్తమై, అనవసర ప్రయాణాలు మానుకోవాలని ప్రజలకు సూచనలు జారీ చేశారు.

**ప్రకాశం జిల్లాలో వాగులో కొట్టుకుపోయిన కారు**

ఇదిలా ఉండగా, ప్రకాశం జిల్లాలోనూ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఒంగోలు సమీపంలోని యరజర్ల–వెంగముక్కలపాలెం మధ్య ఉన్న వాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఓ కారు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. అకస్మాత్తుగా పెరిగిన వరద తీవ్రతకు కారు అదుపుతప్పి వాగులోకి జారిపోయింది. అయితే, డ్రైవర్ అప్రమత్తమై వెంటనే కారులో నుంచి బయటకు రావడంతో ప్రాణనష్టం

తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. రానున్న గంటల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.

### ప్రజా వ్యతిరేక పాలకులు

## ఈసారి ఇంటికే



- డీఎంకే ప్రభుత్వంపై నటుడు, టీవీకే అధినేత విజయ్ తీవ్ర విమర్శలు
- కావేరి డెల్టా రైతుల విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ
- ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో పంటలు నీటిపాలయ్యాయని ధ్వజం
- మొలకెత్తిన ధాన్యంతో ప్రభుత్వ వ్యతిరేకతను పోల్చిన విజయ్
- రైతులను ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఏటా ఇదే దుస్థితి పునరావృతమవుతోందని ఫైర్

వివరాలు 2లో..

## మావోయిస్టు పార్టీలో.. అంతర్గత చీలికలు




పెన్ పవర్ డెస్క్: తాము పోలీసులకు లొంగిపోలేదని, తమ సిద్ధాంతాన్ని ఓడించడం ఎవరి తరమూ కాదని మావోయిస్టు పార్టీ అగ్రనేత చంద్రన్న అభియాన్ ప్రసాదరావు అన్నారు. డీజీపీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడారు. తాము ప్రజల మధ్య ఉండి ప్రజల కోసం పనిచేస్తామని వెల్లడించా రు. మావోయిస్టు పార్టీలో అంతర్గత బిలికలు వచ్చా యని చెప్పారు. తమది లొంగుబాటు కాదని, అభి వృద్ధిలో కలిసి పనిచేసేందుకు నిర్ణయం తీసుకొనే వచ్చామని చెప్పారు. ఇప్పటి వరకు ఉద్యమంలో

వివరాలు 2లో..

## టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తాం

- సచివాలయంలో మంత్రి లోకేశ్ ను కలిసిన టీడీపీ ఎమ్మెల్సీలు
- సుప్రీం తీర్పుపై ఉపాధ్యాయుల ఆవేదనను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన నేతలు
- 2010కు ముందు నియమితులైన టీచర్లపై తీర్పు ప్రభావం
- సుప్రీం ఉత్తర్వుల మేరకు ఇప్పటికే టెట్ నోటిఫికేషన్ జారీ
- టెట్ నిర్వహిస్తూనే, ఉపాధ్యాయుల కోసం న్యాయపోరాటం చేస్తామన్న మంత్రి

వివరాలు 2లో..



## ట్రంప్ కు పుతిన్ షాక్.. ఫ్లుటోనియం ఒప్పందం రద్దు

- 2016 లో ఒబామా హయాంలోనే ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్
- తాజాగా ఈ ఒప్పందాన్ని శాశ్వతంగా రద్దు చేస్తూ సంతకం
- ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో పుతిన్ పై ట్రంప్ ఆగ్రహం

వివరాలు 2లో..



## భీకర తుఫాన్ గా మొంథా

- మొంథా తుఫాన్ ఎఫెక్ట్: కాకినాడకు గ్రేట్ డేంజర్ సిగ్నల్
- కాకినాడ పోర్టులో 10వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ
- విశాఖ, గంగవరం, భీమునిపట్నం, కళింగపట్నంలో 9వ డేంజర్ సిగ్నల్ జారీ
- మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం ఓడరేవులకు 8వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ



పెన్ పవర్ డెస్క్:తుఫాన్ మొంథా భీకరంగా మారింది. తీవ్ర తుఫాన్ గా తీరం దాటనుంది. భయంకరమైన గాలులు తీరాన్ని అల్లకల్లోలం చేయనున్నాయి. తీవ్ర తుఫాన్ గా మొంథా తీరం దాటనున్నట్లు.. 2025, అక్టోబర్ 28వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రకటించింది భారత వాతావరణ శాఖ. భీకర తుఫాన్ మొంథా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం.. కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటనున్నట్లు ప్రకటించింది. తీరం దాటే సమయంలో 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతోపాటు అతి భారీ వర్షాలు పడనున్నట్లు వెల్లడించింది.

**హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఈ జిల్లాల్లో వర్షాలు..**

మొంథా తుఫాన్ ఎఫెక్ట్ తో ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇటు తెలంగాణలోని పలుజిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని

వివరాలు 2లో..



## మొంథా తుపాను... కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు

- దక్షిణ మధ్య, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో అశ్వినీ వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్
- తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌ల ఏర్పాటుకు ఆదేశం
- విజయవాడ, విశాఖ, గుంటూరు డివిజన్లలో సిబ్బందిని సిద్ధం చేయాలని సూచన

వివరాలు 2లో..

## తుపాను బాధితులకు సాయం చేయండి

### కాంగ్రెస్ శ్రేణులకు షర్మిల దిశానిర్దేశం

- మొంథా తుపానుపై షర్మిల స్పందన
- సహాయక చర్యల్లో పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు
- రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలవాలని సూచన



పెన్ పవర్ డెస్క్: మొంథా తుఫాను సృష్టిస్తున్న విపత్కర పరిస్థితుల్లో ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా నిలవాలని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.తుపాను ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్

వివరాలు 2లో..

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- 8వ కేంద్ర వేతన సంఘం విధివిధానాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు
- నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ
- దేశ ఆర్థిక పరిస్థితి, రాష్ట్రాలపై ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోనున్న సంఘం
- సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం
- 2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### చంద్రబాబు పార్టీ అంశాలపై దృష్టి
# వార్నింగా... యాక్షనా...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను ముగించుకుని అమరావతికి చేరుకున్నారు. కృషా? జిల్లాలో నేతల మధ్య విభేదాలపై చంద్రబాబు ఫోకస్ పెట్టే అవకాశముంది. ప్రధానంగా తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం రోడ్డున పడింది. ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడంతో పార్టీని బాగా డ్యామేజీ చేసింది. విదేశాల్లో ఉన్నప్పుడే చంద్రబాబు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి ఎవరినీ పిలిపించి మాట్లాడవద్దని, తాను వచ్చిన తర్వాత ఇద్దరి విషయంలో చర్యలు తీసుకుంటానని చెప్పారు. దీంతో చంద్రబాబు రాకతో ఎవరిపై చర్య చంద్రబాబు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు స్టయిల్ ఆఫ్ యాక్షన్స్ దగ్గర నుంచి చూసిన వారికి ఎవరికైనా .. ఎవరిపైనా చర్యలు ఉండే అవకాశాలు ఉండవన్నది ఒక వాదన. ఆయన పార్టీ అధినేతగా ఇప్పటి వరకూ పార్టీ నుంచి సస్పెన్షన్ చేసిన నేతలు చాలా తక్కువ. పార్టీలు మారినప్పుడే వారిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు తప్పించి, ఇలాంటి వివాదాల విషయంలో ఆయన నేరుగా యాక్షన్ కు దిగే అవకాశం లేదన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ సస్పెన్షన్ వేటు వేయడానికి లైంగిక వేదింపులే కారణం తప్ప పార్టీ విషయంలో రచ్చ కెక్కడం మాత్రం కాదు. ఇప్పుడు తిరువూరు విషయంలోనూ ఇద్దరు నేతలకు హెచ్చరికలతో సరిపెడతారన్నది ఎక్కువ మంది నేతల అభిప్రాయంగా కనిపిస్తుంది. ఎందుకంటే ఇద్దరు నేతలు.. సామాజికవర్గం పరంగా చూస్తే గట్టి వారే. ఇటు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దళిత వర్గానికి చెందినవారు. ఆయనపై చర్య తీసుకుంటే అది తప్పుడు సంకేతాలు వెళతాయని చంద్రబాబు భావించే అవకాశాలున్నాయి. ఇప్పటికే పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్న కొలికపూడి శ్రీనివాసరావును హెచ్చరించి పంపారు తప్పించి చర్యలకు దిగకపోవడాన్ని కొందరు ఈ సందరరేగా గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కూడా యాక్షన్ ఇలాగే ఉంటుందని అంటున్నారు. ఇక విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కృషా? జిల్లాలో బలమైన సామాజికవర్గానికి చెందిన వారు కావడం, అందులోనూ ఆయన ఎంపీగా ఉండటంతో ఆయనకు కూడా హెచ్చరికలతో సరిపెడతారంటున్నారు. చంద్రబాబు కేవలం ప్రకటనల్లో మాత్రమే సస్పెన్షన్ అంటూ హెచ్చరిస్తారని, చేతలకు వచ్చేసరికి కమిటీ వేసి ఆ వివాదం సమసిపోయేలా చేయడంలో దిట్ట అని సీనియర్ నేతలే అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు దృష్టి పెట్టి తిరువూరు సమస్యకు చెక్ పెట్టే అవకాశాలున్నాయి. అంతే తప్ప యాక్షన్ కు దిగే అవకాశాలు మాత్రం లేవన్నది వాస్తవం.

## టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తాం

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ తీర్పుతో ఉపాధ్యాయుల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.
మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి లోకేశ్ ను టీడీపీ ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ కలిశారు. 2010 అక్టోబర్ 23కు ముందు డీఎస్సీల ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు తీర్పుతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని, వారి తరఫున ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని వారు మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, 2025 సెప్టెంబర్ 1 నాటికి ఐదేళ్ల కంటే ఎక్కువ సర్వీస్ ఉన్న ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఈ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 24న టెట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. 20 నుంచి 25 ఏళ్లుగా సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు సైతం ఇప్పుడు టెట్ పాస్ కాకపోతే అనర్హులుగా మారే ప్రమాదం ఉందని, ఇది వారిని తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందని ఎమ్మెల్సీలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా, ఐదేళ్ల లోపు సర్వీస్ ఉన్నవారు ప్రమోషన్లు పొందాలన్నా టెట్ తప్పనిసరి అని పేర్కొన్న విషయాన్ని కూడా వారు వివరించారు. ఎమ్మెల్సీలు చెప్పిన విషయాలపై స్పందించిన మంత్రి లోకేశ్, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం టెట్ నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అదే సమయంలో, ఉపాధ్యాయుల ఆకాంక్షలు, వారి సర్వీసును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో కచ్చితంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## ట్రంప్ కు పుతిన్ షాక్.. ప్లుటోనియం ఒప్పందం రద్దు

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారితీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

**ఒబామా హయాంలోనే..**

2000 సంవత్సరంలో అమెరికా, రష్యాల మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం.. రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.

## మొంథా తుపాను... కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు

'మొంథా' తీవ్ర తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో భారత రైల్వే శాఖ అప్రమత్తమైంది. తక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేకించి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం డివిజన్ల పరిధిలో అవసరమైన యంత్రాలు, సామగ్రితో పాటు సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. తుపాను వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి నివేదిక కోరారు. తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తుపాను కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని కూడా ఆయన పేర్కొన్నారు.

# మావోయిస్టు పార్టీలో.. అంతర్గత చీలికలు

- మొదటి పేజీ తరువాయి

తాము పీడిత ప్రజల కోసం పనిచేశామని, భవి ష్యత్తు లోనూ పీడిత ప్రజల కోసమే పనిచేస్తామని చెప్పారు. పార్టీకి ఆయుధాలు అప్పగించి వచ్చామ ని చెప్పారు. మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేవ్ జీ ఎన్నుకున్నారని తెలిపారు. తాను దేవ్ జీని సపోర్ట్ చేస్తున్నట్టు తెలిపారు. దేశమంతా మావో ఐడియాలజీతోనే ఉందని తాము ప్రజల మధ్య ఉండి అదే ఐడియాలజీతో పనిచేస్తామని చెప్పారు. అనారోగ్యం సమస్యలతో లొంగిపోవాల్సి వచ్చిం దని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పార్టీని వీడాల్సి వచ్చిందని వివరించారు.

**లొంగిపోతే చర్యలుండవ్: డీజీపీ**

జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్ తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్ అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్ వార్? లో చేరారని డీజీపీ చెప్పారు. 1983లో కమాండర్ అయ్యారని,1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారనిఅన్నారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీసభ్యుడయ్యారని, 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్ట్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయార ని డీజీపీ తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశార న్నారు. అతని స్వస్థలం మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారని అన్నారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారని వివరించారు. 2014లో స్టేట్ కమిటీ సభ్యుడయ్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్ బాధ్యతలు నిర్వహించారని వివరించారు. బండ ప్రకాశ్పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తామని తెలిపారు. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇవ్వనున్నట్టు చెప్పారు. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతు " న్నారని, పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదని అన్నారు. అవసరమైతే వారికి రక్షణ కల్పిస్తామని డీజీపీ తెలిపారు.

# తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను..

- మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా వాగులు ఆకస్మికంగా పొంగిపొర్లే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి మొంథా తుపాను ప్రభావం, ప్రభుత్వ సన్నద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**తీరం దాటే ప్రాంతంపై ప్రత్యేక దృష్టి**

ప్రస్తుతం మొంథా తుపాను అత్యంత వేగంగా తీరానికి సమీపిస్తోందని, ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నం సహా పలు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, తుపాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు తక్షణమే మరిన్ని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యంత్రసామాగ్రి, కమ్యూనికేషన్ పరికరాలు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గడచిన అనుభవాలను, ముఖ్యంగా హుద్‌హుద్ తుపాను సృష్టించిన విధ్వంసాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి స్ఫూర్తితో కేవలం నాలుగు రోజుల్లోనే ప్రజలను గట్టెక్కించామని, అదే పట్టుదలతో ఇప్పుడు పనిచేయాలని పిలుపునిచ్చారు.

**క్షేత్రస్థాయిలో పక్కా సమాచారం ఉండాలి**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంత విస్తీర్ణంలో నీరు నిలిచింది, ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో కచ్చితమైన అంచనాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నందున ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మిక వరద ప్రవాహం వచ్చే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతంలో అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

**డ్రోన్లతో పర్యవేక్షణ, తక్షణ పునరుద్ధరణ**

తుపాను ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా పంట నష్టం వివరాలను రైతులు నేరుగా ప్రభుత్వానికి పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో మార్పులు చేయాలని సీఎం సూచించారు.
డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను, గాలుల కారణంగా కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, టవర్లను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపామని, 2,703 జనరేటర్లను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం పోలీస్ శాఖ 81 టవర్లతో వైర్‌లెస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తుపాను కారణంగా రోడ్లపై చెట్లు, స్తంభాలు కూలిపోయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో ఉందని మంత్రి నారా లోకేశ్ సీఎంకు తెలిపారు. రాయలసీమలో ప్రస్తుతం వర్షాలు లేనందున కృష్ణా నది ప్రవాహాలను అక్కడి చెరువులకు మళ్లించి, ఒక్క టీఎంసీ నీటిని కూడా వృథా చేయవద్దని జలవనరుల శాఖ అధికారులకు చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తుపాను బాధితులకు సాయం చేయండి

- మొదటి పేజీ తరువాయి

శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని షర్మిల సూచించారు. "ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే విషయంలో మన నాయకులు ముందుండాలి. ప్రాణనష్టం జరగకుండా చూడటం మనందరి బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడమే మన కర్తవ్యమని తెలిపారు. మరోవైపు, మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. రహదారులు చెరువులను తలపిస్తుండగా, అనేక లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో అధికార యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ప్రజా వ్యతిరేక పాలకులు ఈసారి ఇంటికే

నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్.. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కావేరి డెల్టా ప్రాంతంలో ధాన్యం కొనుగోళ్లు, వరద నష్టాల విషయంలో ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రైతుల జీవితాల పట్ల ఉదాసీనత చూపుతూ వారిని మోసం చేస్తోందని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తీవ్రంగా ధ్వజమెత్తారు.
డెల్టా ప్రాంతాన్ని ముంచెత్తుతున్న ఎడతెరిపిలేని వర్షాలు వరి పంటలను నాశనం చేయడమే కాకుండా, డీఎంకే ప్రభుత్వ అసమర్థతను, నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేశాయని విజయ్ అన్నారు. "నీటికి నాని మొలకెత్తిన ధాన్యం గింజల్లాగే, డీఎంకే ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో నిరసన కూడా మొలకెత్తి, పెరిగి, ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తుంది" అని ఆయన హెచ్చరించారు. కురుస్తున్న వర్షాల నుంచి మిగిలిన ధాన్యం నిల్వలను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తక్షణ చర్యలు తీసుకోలేకపోయిందని విజయ్ ప్రశ్నించారు. "రైతులపై నిజంగా శ్రద్ధ ఉన్న ప్రభుత్వం వారి జీవనోపాధిని కాపాడటానికి, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి సహాయపడుతుంది. కానీ ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తూ, రైతులు కష్టపడి పండించిన పంట వర్షానికి కుళ్లిపోయేలా చేసి పేద రైతులను అణిచివేస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న పేద రైతులకు సకాలంలో కొనుగోళ్లు, గిట్టుబాటు ధర లభించే వ్యవస్థ ఉండాలని విజయ్ నొక్కి చెప్పారు. "ప్రతి ఏటా ఇదే దయనీయ పరిస్థితి పునరావృతమవుతోంది. రైతులు తమ పంటను అమ్ముకొని సంపాదించుకోకుండా స్టాలిన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటుందా?" అని ఆయన నిలదీశారు. డెల్టా ప్రాంత ప్రయోజనాలకు తామే కాపలాదారులమని డీఎంకే చెప్పుకోవడాన్ని విజయ్ ఎద్దేవా చేశారు. "స్టాలిన్ తాను డెల్టా బిడ్డనని గొప్పలు చెప్పుకుంటారు, కానీ ఏటా రైతుల పంటలు వర్షాలకు నాశనమవుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోంది. ఇలాంటి నష్టాలను నివారించడానికి ముందస్తు చర్యలు ఉండక్కర్లేదా? పండించిన ధాన్యాన్ని కాపాడటానికి నిల్వ సౌకర్యాలు మెరుగుపరచవద్దా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. నిల్వ ఉంచిన బస్తాల్లోనే ధాన్యం మొలకెత్తినట్లే, డీఎంకేపై ప్రజా వ్యతిరేకత కూడా ప్రజల మనసుల్లో మొలకెత్తడం ప్రారంభమైందని, ఈ అసంతృప్తి త్వరలోనే బలపడి ప్రజా వ్యతిరేక పాలకులను ఇంటికి పంపిస్తుందని విజయ్ అన్నారు. రైతు వ్యతిరేక కార్యకలాపాలను తక్షణమే నిలిపివేసి, ఈశాన్య రుతుపవనాల నేపథ్యంలో పంటలను, ప్రజలను కాపాడటానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం (8%ష్ట జవత్‌తీఖ్రీ ్రాఖఎ జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు (%ఱవతీఎం శీట =వటవతీవఅఎవ%) ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికి పైగా పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. వేతన సంఘం ఒక తాత్కాలిక వ్యవస్థలా పనిచేస్తుంది. ఇందులో ఒక ఛైర్‌పర్సన్, ఒక పార్ట్‌టైమ్ సభ్యుడు, ఒక మెంబర్-సెక్రటరీ ఉంటారు. ఈ కమిషన్ తన నియామకం జరిగిన తేదీ నుంచి 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన సిఫార్సులను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైతే, తుది సిఫార్సులకు ముందే మధ్యంతర నివేదికలు కూడా ఇచ్చే వెసులుబాటును కల్పించారు. సిఫార్సులు చేసేటప్పుడు కమిషన్ పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ నిర్దేశించింది. దేశ ఆర్థిక పరిస్థితి, ఆర్థిక క్రమశిక్షణ ఆవశ్యకత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల లభ్యత వంటి అంశాలను పరిశీలించనుంది. అలాగే, ఈ సిఫార్సుల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందో కూడా అంచనా వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు , ప్రైవేట్ రంగంలోని ఉద్యోగుల జీతభత్యాలు, పని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని నివేదిక రూపొందించాల్సి ఉంటుంది. సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగుల జీతభత్యాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సేవా నిబంధనలను సమీక్షించి, వాటిలో మార్పులను సూచించడం ఈ కమిషన్ ప్రధాన విధి. ఈ క్రమంలో, 8వ వేతన సంఘం సిఫార్సులు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘాన్ని 2014 ఫిబ్రవరిలో ఏర్పాటు చేయగా, దాని సిఫార్సులను ప్రభుత్వం 2016 జనవరి నుంచి అమలు చేసిన విషయం తెలిసిందే. 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వం 2025 జనవరిలో ప్రకటన చేసింది. తాజాగా కేబినెట్ ఆమోదంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందుకు సాగనుంది.

# భీకర తుఫాన్ గా మొంథా

- మొదటి పేజీ తరువాయి

వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అక్టోబర్ 28న తీరం దాటిన తుఫాన్ కారణంగా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్స్ ఉన్నట్లుగా హెచ్చరించింది. అందులోభాగంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇటు హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ కేంద్రం. హన్మకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, జోగులాంబ గద్వాల్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు.

సహాయక చర్యల్లో 11 NDRF ,12 SDRF బృందాలు

సహాయ చర్యలు వేగవంతం చేసింది ఏపీ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ అంతటా 11 NDRF ,12 SDRF బృందాలు సిద్ధం చేసింది. పడవలు, లైఫ్ జాకెట్లు, OBMలు, ఈతగాళ్ళు ,వైద్య కిట్లతో ప్రతి సహాయక బృందాలు రెడీగా ఉన్నాయి. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లను అందుబాటులో ఉంచింది. అత్యవసర అంబులెన్స్ నెట్‌వర్క్‌లు, 108 ,104 వాహనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి.

**కాకినాడకు డేంజర్ సిగ్నల్..**

కాకినాడకు డేంజర్ సిగ్నల్ జారీ చేసింది వాతావరణ శాఖ. తీరం దాటే సమయంలో గంటకు 90 ననుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు విరుచుకుపడే అవకాశం ఉంది. కాకినాడ జిల్లాలోని 12 మండలాల్లో హై అలర్ట్? ప్రకటించారు. 24 గంటల్లో ఏపీలోని 8 జిల్లాలకు ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కాకినాడ సముద్ర తీరంలో రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. సముద్రానికి ఆనుకని ఉన్న గ్రామాల ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలిస్తున్నారు అధికారులు. సహాయక చర్యలకోసం కాకినాడ, పిఠాపురం, తాళ్లరేవులో హెలీ పాడ్లు ఏర్పాటు చేశారు.

**ఒడిశా హై అలర్ట్:**

మోంథా తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్?తో పాటు ఒడిషాపైన పడింది. ముఖ్యంగా ఒడిశాలోని ఎనిమిది దక్షిణ జిల్లాలు మల్కన్‌గిరి, కోరాపుట్, నబరంగ్‌పూర్, రాయగడ, గజపతి, గంజాం, కలహండి, కంధమల్?పై తీవ్ర ప్రభావం చూపించనుంది. తుఫాన్ నేపథ్యంలో ఒడిషా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మేరకు తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో సహకయ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా1,496 మంది గర్భిణీ స్త్రీలు సహా దాదాపు 3,000 మందిని తరలించారు. 1445 తుఫాను ఆశ్రయాలను తెరిచారు. 140 రెస్క్యూ బృందాలను మోహరించింది. తుఫాను ప్రభావానికి గురయ్యే తొమ్మిది జిల్లాల్లోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీలకు అక్టోబర్ 30 వరకు సెలవులు ప్రకటించారు.

**తమిళనాడులో భారీ వర్షాలు:**

మొంతా తుఫాను ప్రభావంతో చెన్నై, తిరువళ్లూరు, రాణిపేట, కాంచీపురంతో సహా ఉత్తర తమిళనాడులో మంగళవారం (అక్టోబర్ 28) భారీ నుండి అతి భారీ వర్షాలు కురిశాయి. తుఫాను ఏపీ తీరం దాటిన కూడా ఈ ప్రాంతంలో వర్షాలు కొనసాగుతాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (%=వీజ%) తెలిపింది. తుఫాను ఎఫెక్ట్?తో తిరువళ్లూరు, చెన్నై జిల్లా కలెక్టర్లు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారు.

కుండపోత వర్షాలు.. రెడ్ అలర్ట్ జిల్లాలు :

ఆంధ్రప్రదేశ్ : కాకినాడ, కోనసీమ, అనకాపల్లి, ఏలూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లా, వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు

**తెలంగాణ :** ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, సూర్యాపేట,

**ఈదురు గాలులు :**

తీవ్ర తుఫాన్ మోంథా తీరం దాటే సమయంలో 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. గాలుల తీవ్రతకు చెట్లు కూలిపోవచ్చు. కరెంట్ వైర్లు కట్ అవుతాయి. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతింటుంది.

**రవాణాకు బ్రేక్ :**

తీవ్ర తుఫాన్ మోంథా ప్రభావంతో ఇప్పటికే విశాఖపట్నం, రాజమండ్రి విమానాశ్రయాలు మూసివేత. అన్ని విమాన సర్వీసులు రద్దు చేసిన విమానయాన శాఖ. హైదరాబాద్ శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన అన్ని విమాన సర్వీసులు రద్దు.

**రైళ్లు రాకపోకలు బంద్ :**

విశాఖపట్నం, కాకినాడ నుంచి రాకపోకలు సాగించి 45 రైళ్ల రాకపోకలను రద్దు చేశారు అధికారులు. మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించారు.

**బస్సు సర్వీసులు :**

తీవ్ర తుఫాన్ తీరం దాటే కాకినాడ, మచిలీపట్నం, కళింగపట్నం ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు తిరిగే అన్ని బస్సు సర్వీసులను రద్దు చేశారు అధికారులు. ఆయా ప్రాంతాలకు తాత్కాలికంగా బస్సు సర్వీసులు నిలిపివేశారు.

**రెస్క్యూ ఆపరేషన్ :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విపత్తు నివారణ సర్వీసులకు చెందిన 500 బృందాలు ఫీల్డ్ లోకి దిగాయి. తుఫాన్ ముందు.. తర్వాత సహాయ చర్యలు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

**జనం తరలింపు :**

తీవ్ర తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని 50 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది ఏపీ ప్రభుత్వం. తుఫాన్ కేంద్రాలు, ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. మూడు రోజులు అక్కడే అన్నీ సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేసింది.

## ప్రజలకి భరోసా కల్పిస్తూన.. ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజేయులు..

**పెన్ పవర్,గుంటూరు, అక్టోబర్, 28**

ప్రత్తిపాడు నియోజకవర్గం గుంటూరు రూరల్ మండలం వెంగలాయపాలెం గ్రామం, పూలే నగర్ ,వాగు పోరంబోకు ప్రాంతలలోనివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నల్లపాడు లోన లయోలా స్కూల్ లోని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకి భరోసా కల్పిస్తూ అన్ని వసతులు త్రాగు నీరు, ఆహారం, వైద్యం కోసం మందులు ఏర్పాట్లును కల్పించి, వారిని పరామర్శించిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు డా.బూర్ల రామాంజేయులు.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించడంమైనది.



పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

## పునరావాస కేంద్రాల్లో 805 మందికి ఆహారం, త్రాగునీరు, ఇస్తున్న.. కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 28.**

మొంథా తుఫాను ప్రభావం వలన గుంటూరు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన 73 పునరావాస కేంద్రాల్లో 805 మంది వచ్చారని, వారికి ఆహారం, త్రాగునీరు, మౌలిక వసతుల కల్పన చేస్తున్నామన్న కమిషనర్ పులి శ్రీనివాసులు. పునరావాస కేంద్రాల్లో చిన్న పిల్లలకు ప్రత్యేకంగా బిస్కెట్స్, పాలు అందుబాటులో ఉంచాలని నోడల్ అధికారులకు ఆదేశాలు.. కేంద్రాల్లో పారిశుధ్య పనుల్లో లోపం లేకుండా ప్రజారోగ్య అధికారులు శ్రద్ధ తీసుకోవాలి. మంగళవారం సాయంత్రానికి తుఫాన్ తీవ్రత పెరగనున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఆహారం సిద్దం చేసుకోవాలని అధికారులకు ఆదేశం. నగరంలో ఇంకా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని తక్షణం పునరావాస కేంద్రాలకు తీసుకురావాలని సచివాలయ కార్యదర్శులకు ఆదేశం. జిఎంసి అధికారులు, సచివాలయ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నామని తెలిపిన కమిషనర్...

## తుఫాన్ పునరావాస కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి..





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 28**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని తుఫాన్ పునరావాస కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి. గుంటూరు మిర్చి యార్డు, స్థంబాల గరువు పుల్లయ్య మున్సిపల్ హై స్కూల్ లోని పునరావాస కేంద్రాలలో సౌకర్యాలను గురించి ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్న ఎమ్మెల్యే. అధికారులు, ఎన్డీయే కూటమి నేతలు ప్రజలకు అందుబాటులో ఉంటారు. ప్రజలు ధైర్యంగా ఉండాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లు ఎప్పటికప్పుడు తుఫాన్ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

## ఉన్నవా గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో పెంకుటిల్లు కాలిన ఘటన..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 28:**

మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో ఈరోజు దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ పెంకుటిల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయింది.ప్రమాదం జరిగిన ఇంట్లో పల్లపోతుల పోలిరాజు అనే వ్యక్తి మాత్రమే నివాసం ఉండేవారని సమాచారం.ఆయన రోజువారి కూలీ పని నిమిత్తం తరచూ గుంటూరుకు వెళ్ళివస్తూ ఉండేవారని గ్రామస్థులు తెలిపారు.ఘటన సమయంలో ఎవ్వరు ఇంట్లో లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది ఘటనా స్థలాన్ని చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అయితే ఇంటి ఆస్తికి భారీ నష్టం

## మొంథా తుఫాన్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### - ప్రత్యేక అధికారి రాజన్ బాబు

**పెన్ పవర్, అక్టోబర్ 28, అద్దంకి**

మొంథా తుఫాన్ విజృంభిస్తున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ప్రత్యేక అధికారి రాజన్ బాబు తెలిపారు. మంగళవారం సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుఫాను పురాతవాస కేంద్రంలో 70 మందికి నిరశ్రాయులకు ఆశ్రయం కల్పించినట్లు ప్రత్యేక అధికారి రాజన్ బాబు తెలిపారు. మండలంలోని 20 గ్రామాలకుగాను 16 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పునరావస కేంద్రాలను ప్రత్యేక అధికారి రాజన్ బాబు, తహసిల్దార్ రవిబాబు, ఎంపీడీవో జ్యోతిర్మయి, సంతమాగులూరు సీఐ వెంకట్రావు, ఎస్సై పట్టాభి రామయ్య పర్యవేక్షించారు. మొంథా తుఫాన్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి రాజన్ బాబు అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఎవరు కూడా బయటకు రావడం గాని, ఊళ్లకు ప్రయాణాలను విరమించుకోవాలన్నారు. సాధ్యమైనంత విధంగా అందరూ ఇళ్లల్లోనే ఉండేట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటి నుండి జరిగే పది గంటలు చాలా కీలకం, ప్రమాదకరం అని



సంతమాగులూరు సీఐ వెంకట్రావు తెలిపారు. విధ్యుత్ స్థంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో టార్చిలైట్స్, క్యాండిల్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ రోజు సాయంత్రం 6 గంటల నుండి అత్యవసర సేవలు (పాల డైరీలు, కూరగాయలు, మెడికల్) మినహా అన్ని షాపులు



మూసివెయాలని సూచించారు. ఏదైనా అత్యవసరమైతే హెల్ప్ లైన్ నెంబర్లకు కానీ, మీ గ్రామాల్లోని సచివాలయ సిబ్బందికి గాని, లేదా మీ ఏరియా పోలీస్ స్టేషన్ కు గాని సమాచారం ఇవ్వాలని తాసిల్దార్ రవిబాబు తెలిపారు. జరగబోయే పది గంటలు అత్యంత కీలకం అని ఎవరి జాగ్రత్తలు వారే పాటించుకోవాలని ఎంపీడీవో జ్యోతిర్మయి తెలిపారు.

## మానవసేవే మాధవసేవ..

### ఆపదలో ఉన్న వారికి చెయ్యి ఇవ్వాలి..విపత్కర పరిస్థితుల్లో ఉన్నవారిని ఆదుకోవాలి.

### పునరావాస కేంద్రాల్లో అల్పాహారం అందిస్తున్న. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 28**

మొంథా తుఫాన్ కారణంగా బాపట్ల నియోజకవర్గం గణపవరం బాపూజీ కాలనీ సందర్శించిన, ముంపు ప్రాంతాల్లో ఉన్నటువంటి వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు రావాలని అలాగే అక్కడ ఉన్నటువంటి వారికి మంగళవారం అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ వారికి వాటర్ బాటిల్ బ్రెడ్డు బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ్మ తుఫాన్ రక్షణ చర్యల్లో ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో కృషి చేస్తుందన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ, సీనియర్ ఐఏఎస్ అధికారులను జిల్లాలకు ఇంచార్జిలుగా నియమించడం, పునరావాస కేంద్రాలతో పాటు ఆరోగ్య రక్షణ చర్యలు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో తుఫాను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని అన్నారు.. ప్రజలు ఎవరు అధైర్య పడకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అత్యవసరమైతే తప్ప బయటకి ఎవరు రావద్దని జిల్లా అధికారుల సూచనలను పాటిస్తూ ఈ రెండు రోజులు సమన్వయం పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తూర్పు సత్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ తులసి కుమారి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలను ఎంతగానో అప్రమత్తం చేశాయి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 28**



తీర ప్రాంత గ్రామాల ప్రజల తోపాటు వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు కూడా అధికార యంత్రాంగంకు సహకరించాలి. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ముందస్తు చర్యలతో జిల్లా ప్రజలను మరింత అప్రమత్తం చేశారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను తరలించి ఆస్తి,ప్రాణ నష్టాలు లేకుండా అధికార యంత్రాంగం కృషి చేస్తుంది. రాత్రికి తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో భారీ గాలులు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమయ్యి బయటకు వచ్చే సమయాలలో అధికారులకు సమాచారం ఇచ్చి బయటికి రావాలి. పూరి గుడిసెలలో ఉండే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి.వృద్ధులు, చిన్నారులు, బాలింతలు,గర్భిణీలు, వైద్యాధికారుల సూచనలు పాటించి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ .

## కొత్తపేట,పాత గుంటూరు మరియు లాలాపేట పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తుఫాను షెల్టర్స్, డి.యస్.పి.అబ్దుల్ అజీజ్..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 28**

మొంథా తుఫాన్ దృష్ట్యా గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని కొత్తపేట,పాత గుంటూరు మరియు లాలాపేట పోలీస్ స్టేషన్ ల పరిధిలోని లోతట్టు ప్రాంతాలు,తుఫాను షెల్టర్స్ ని ఈస్ట్ డి.యస్.పి. అబ్దుల్ అజీజ్ విజిట్ చేసి నివాసముండే ప్రజలకు తగిన సూచనలు చేసారు. మొంథా తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నాయని, ఈ తరుణంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ఆదేశించారు. తుఫానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని తెలిపారు.. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. తుఫాన్ తీవ్రత మంగళవారం సాయంత్రం నుంచి ఎక్కువ కానుందని చెప్పారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. మూడు రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు



ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. ఏదైనా సమాచారం లేదా సహాయం కోరుకు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8688831568 లేదా112 నంబర్లని సంప్ర దించగలరు అని తెలియజేసారు.

## మొంథా తుఫాను ప్రభావం ఎదుర్కొనేందుకు ఆర్డీవో చర్యలు ముమ్మరం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 28**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న 'మొంథా' తుఫాను నేపథ్యంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

**క్షేత్రస్థాయి పర్యటనలు:** చెరువులు, కాలువలు, లోతట్టు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, నీటి నిల్వ సామర్థ్యం వంటి వివరాలను తెలుసుకుంటున్నారు.

**అధికారులతో సమీక్షలు:** జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో నిరంతరం టెలీకాన్ఫరెన్స్‌లు, సమావేశాలు నిర్వహిస్తూ, సహాయక చర్యలపై దిశానిర్దేశం చేస్తున్నారు.


**ముందస్తు జాగ్రత్తలు:** ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలోని ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.

**కంట్రోల్ రూమ్‌లు:** తుఫాను పరిస్థితిని పర్యవేక్షించడానికి మరియు సహాయక చర్యలను సమన్వయం చేయడానికి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వాటి ద్వారా తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

**అప్రమత్తత:** విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్లపై నీరు నిల్వ వంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం, అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## లింగంగుంట్ల వంతెనపై లారీ బోల్తా..

### ట్రాఫిక్ ను సత్వరమే క్లియర్ చేసిన పోలీసులు..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 28:**

నరసరావుపేట నుండి చిలకలూరిపేట వైపు లోడుతో వస్తున్న ఒక లారీ ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో లింగంగుంట్ల వంతెనపై తిరగబడింది. రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని లారీని పక్కకు తరలించి, ట్రాఫిక్‌ను సవ్యంగా కొనసాగించేలా చర్యలు చేపట్టారు.ఈ ప్రమాదంలో వంతెన సైడ్ వాల్ సుమారు 20 మీటర్ల మేరకు దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. ఈ దారిలో ప్రయాణించే వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. వంతెనపై తాత్కాలికంగా ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఏఈ కి ఎస్ఐ అనిల్ కుమార్ ఫోన్ ద్వారా సమాచారం అందించి తగు భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రకృతి విపత్తుల నుంచి ప్రజల్ని కాపాడటంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా

**ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మొంథా తీవ్రతను పర్యవేక్షిస్తూ, రాష్ట్రప్రజలకు చిన్న ఇబ్బంది లేకుండా పనిచేస్తున్నారు.**

**పట్టణ మరియు శివారు ప్రాంతాల్లో పర్యటించి సుగాలీ కాలనీ ప్రాంతవాసుల్ని పునరావాస కేంద్రానికి తరలించిన ప్రత్తిపాటి.**

**బస్సులు ఏర్పాటుచేసి ప్రజల్ని సురక్షితంగా సమీపంలోని పాఠశాలలకు తరలించి, భోజన వసతి కల్పించిన ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 28:**

చిలకలూరిపేట: నియోజకవర్గంలో మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం సాయంత్రం పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వివిధ విభాగాల అధికారులు.. కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు.. అనుబంధ విభాగాల సభ్యులతో కలిసి 25వ వార్డు (జాగుపాలెం), 28వ వార్డు (కొండ్రుపాడు), సుగాలి కాలనీల్లో పర్యటించారు. సుగాలి కాలనీ, చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజల్ని సమీపంలోని మున్సిపల్ పాఠశాలకు బస్సుల్లో తరలించే ఏర్పాట్లు చేసిన ప్రత్తిపాటి.. ప్రజలకు స్వయంగా ఆహారం అందించి వారికి ధైర్యం చెప్పారు.

**తమకు ఏ కష్టం రాకుండా చంద్రబాబు చూసుకుంటాడన్న ధైర్యంతో ప్రజలున్నారు...**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం.. అధికార యంత్రాంగం తుపాను పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి సర్వ సన్నద్ధంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, మంత్రులు ఎప్పటికప్పుడు తుపాను తీవ్రతను గమనిస్తూ, ఆర్టీజీఎస్ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు. సమస్యల పరిష్కారానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి కూడా మొంథా తీవ్రతపై సమీక్షించి,



అధికారులకు సూచనలు, సలహాలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు కష్టమొస్తే చంద్రబాబు నాయుడు ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయరని, గతంలో రాష్ట్రంలో సంభవించిన ప్రకృతి విపత్తులను ఎంత సమర్థవంతంగా ఎదుర్కొన్నారో తెలిసిందేనని, వాటి బారి నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడటంలో ఆయన తర్వాతే ఎవరైనా అని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రానికి, ప్రజలకు అండగా నిలిచే నాయకుడు ఉండగా ఎవరికీ ఏ కష్టం రాదని, ఆ నమ్మకం, ధైర్యంతోనే ఏపీ ప్రజలు నేడు మొంథా సంగతి చంద్రబాబు చూసుకుంటాడని ధీమాగా ఉన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. స్థానిక యంత్రాంగం ఈ రాత్రి మరింత అప్రమత్తంగా ఉండాలని, తుపాను తీరాన్ని సమీపించినందున ప్రభావం అధికంగా ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు. అర్ధరాత్రి కూడా ప్రజలకు అందుబాటులో ఉండి.. వారికి ఏ కష్టం రాకుండా చూద్దామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు, వార్డు నాయకులు తదితరులున్నారు.

# గుంటూరు జిల్లా తుఫాన్ కంట్రోల్ రూమ్ నెంబర్లు..



**పెన్ పవర్ గుంటూరు, అక్టోబరు 28**

మొంథా తుఫానుకు జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు.

గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం 0863-2234014
గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ : 0863-2345103
తెనాలి సబ్ కలెక్టర్ ఆఫీస్ : 9866671291
గుంటూరు ఆర్డీవో ఆఫీస్ : 0863-2240679
మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ : 08645-295192
పొన్నూరు మునిసిపాలిటీ : 08643-247737
తెనాలి మున్సిపాలిటీ : 1800-425 6468
గుంటూరు (తూర్పు) మండలం : 7993955719
గుంటూరు (పశ్చిమ) మండలం : 9849904016
మేడికొండూరు మండలం : 9949098615
పెదకాకాని మండలం : 9949098617
పెదనందిపాడు మండలం : 9949098619
ఫిరంగిపురం మండలం : 9949098620
ప్రత్తిపాడు మండలం : 9949098621
తాడికొండ మండలం : 9949098624
తుళ్లూరు మండలం : 9849904017
వట్టిచెరుకూరు మండలం : 9989991004
తెనాలి మండలం : 9849904023
కొల్లిపర మండలం : 9949098512
పొన్నూరు మండలం : 9849904021
చేబ్రోలు మండలం : 9381573381
కాకుమాను మండలం : 9949098631
మంగళగిరి మండలం : 9949098614
తాడేపల్లి మండలం : 7032929342
దుగ్గిరాల మండలం : 7032929351.

# పునరావాస కేంద్రంలో అల్పాహారం అందజేత.. శ్రీపాటి వేణు..



**పెన్ పవర్,గుంటూరు,పెదకాకాని, అక్టోబర్, 28**

మండల పరిధిలోని వినిగండ్ల బుడగ జంగాల కాలనీలో గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ దృష్ట్యా కురుస్తున్న వర్షాలు కారణంగా రెండు రోజుల నుంచి ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకోవడానికి వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రహించిన వెనిగండ్ల బుడగ జంగాల కాలనీకి చెందిన శ్రీపాటి వేణు, తన కుమార్తె జెస్సిలు తన వంతు సహాయ సహకారాలుగా నిర్వాసితులకు సుమారు 150 మందికి పాలు,అరటికాయలు, బిస్కెట్లు అందజేశారు.

# అమీనసాహేబ్ పాలెంలో వాగు ముంపు

## 8 కుటుంబాల తరలింపు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 28:**

నాదెండ్ల : మండలంలోని అమీనసాహేబ్ పాలెం గ్రామంలో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలోని కేంద్రీయ విద్యాలయం వెనుక వాగు ప్రక్కన నివసిస్తున్న 8 కుటుంబాలను తహశీల్దార్ మరియు రెవెన్యూ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాలు లేదా వాగులో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలోని ప్రజల భద్రతకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ఉండేందుకు అధికారులు ఈ చర్య చేపట్టారు. ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఈ కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు తహశీల్దార్ తెలిపారు.



# మొంథా తుఫాన్ ప్రభావం

## - అప్రమత్తంగా ఉన్న పల్నాడు జిల్లా పోలీసులు

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, రావిపాడు గ్రామంలో సెయింట్ మేరీస్ తెలుగు మాధ్యమ పాఠశాల వద్ద అతిపెద్ద చింతచెట్టు రోడ్డు కి అడ్డంగా నేలకొరిగింది. తుఫాన్ గాలులకు ప్రమాదవశాత్తు నేలకొరిగిన భారీ చింత చెట్టు. ఎప్పుడూ రద్దీగా ఉండే బైపాస్ రోడ్ లో చెట్టు కుప్పకోలే సమయంలో వాహనాలు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం. రాకపోకలకు అంతరాయం కలగడం వలన వెంటనే స్పందించిన నరసరావుపేట పోలీస్ యంత్రాంగం. మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ మేరీస్ తెలుగు మాధ్యమ పాఠశాల వద్ద రోడ్డు మీద నెలకొరిగిన చెట్టును నరసరావుపేట రూరల్ పోలీసులు వెంటనే తొలగించారు. మంగళవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో చెట్టు తుఫాన్ ప్రభావంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై సిహెచ్. కిషోర్ తన సిబ్బందితో అక్కడకు చేరుకుని (జె సి బి) యంత్ర సహాయంతో చెట్టును తొలగించి రాకపోకలు సజావుగా జరిగేలా చేశారు. జిల్లా ప్రజలు మొంథా తుఫాన్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ చర్యలు చేపట్టేందుకు పోలీసు శాఖ ఎప్పుడు ప్రజలకు చేరువలో ఉందని ఎస్పీ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు, నియంత్రణ కేంద్రం 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా పోలీసులకు ఎస్పీ సూచనలు జరిచేశారు. జిల్లాలోని చెరువులు, వాగులు, వంతెనల వద్ద పహారా ఏర్పాటు చేసి గస్తీ కొనసాగిస్తున్నామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు



తరలించాలి అని ఇబ్బందికి తెలిపారు. వరదల పరిస్థితి, రహదారుల స్థితి తెలుసుకునేందుకు గమనిక కొనసాగించాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకొని తగ్గిన చర్యలు కొనసాగించాలన్నారు. పిడుగుపాట్ల సమయంలో చెట్ల కింద ఎవరు నిలబడవద్దు అని ప్రజలకు చెప్పారు. ఈదురు గాలులు, వర్షాల కారణంగా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలినపుడు వెంటనే తొలగించాలి అని ఆదేశించారు. రాకపోకలకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర అవసరాలకు యంత్రాలు, రెయిన్ కోట్లు, తాళ్లు, గొడ్డళ్లు, లైట్లు సిద్ధంగా ఉంచాలి అని సిబ్బందికి తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా పహారా బలపరచాలన్నారు. వర్షపు నీరు చేరిన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాల సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే డయల్ 100 లేదా 112 ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటు

## 25 సంవత్సరాల కల నెరవేర్చండి

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుని కోరిన ఆటోడ్రైవర్లు



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గత 25 సంవత్సరాలుగా ఆటో స్టాండ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లకు శు భవార్త. నియోజకవర్గంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో ఆటోనగర్ నిర్మాణానికి భూమి సేకరణ చేశారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును కలిసి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే ఈ సమస్యను సానుభూతితో విని, త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆటోనగర్ నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులను కలిసి అనుమతులు పూర్తి చేయించి, నిర్మాణాన్ని త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ చర్యలు డ్రైవర్లలో ఆశలు రేకెత్తించాయి. నగరంలో 500కి పైగా ఆటోలు ప్రయాణికులకు సేవలందిస్తున్నప్పటికీ, స్టాండ్ లేకపోవడంతో రోడ్లపై వాహనాలు ఆపుకుని ట్రాఫిక్ జామ్‌లు, పోలీసులతో ఘర్షణలు, ఆదాయంలో 30-40 శాతం క్షీణత వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2018లో ట్రాఫిక్ సమస్యలపై చర్చలు జరిగినా, ఇప్పటివరకు పరిష్కారం లేకపోవడంతో డ్రైవర్లు ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని అభ్యర్థన పత్రం సమర్పించారు. గుంటూరు లోని ఆటోనగర్, విజయవాడలోని 1966లో స్థాపించబడిన జవహర్‌లాల్ నెహ్రూ ఆటో నగర్ (ఆసియాలోనే అతిపెద్ద ఆటో హబ్) మోడళ్లను అనుసరించి, నరసరావుపేటలో 5-10 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలు 60 శాతం తగ్గుతాయని, డ్రైవర్ల ఆదాయం పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక్కడ పార్కింగ్, మెయింటెనెన్స్ సౌకర్యాలతో పాటు 200కి పైగా ఉద్యోగాలు సృష్టి కావచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట అభివృద్ధికి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కీలకం. గుంటూరు, విజయవాడలాగా ఇక్కడ కూడా ఆటోనగర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తాను. జిల్లా కలెక్టర్‌తో చర్చించి, భూమి కేటాయింపు, నిధులు, అనుమతులు పూర్తి చేస్తాను అని హామీ ఇచ్చారు.

# ఎడ్లపాడు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 28:**

జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు మంగళవారం గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో సమావేశమై, మొంథా తుఫాన్ ప్రభావం,వర్షాల పరిస్థితులు,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,వారు తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరాలు సేకరించారు.మొంథా తుఫాన్ ప్రభావిత మండలాల్లో, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పల్నాడు జిల్లాలో సాగు చేస్తున్న పత్తి మరియు ఇతర వాణిజ్య పంటలకు నీరు మునిగే పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు.పొలాల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా తక్షణమే తొలగించాలని, పంట ఎదుగుదలకు ఉపయోగపడే బూస్టర్ ఎరువులు వేయాలని రైతులకు సూచించారు.అలాగే తెగుళ్ళు, పురుగుల నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.జగ్గారావు మాట్లాడుతూ ప్రతి మండల వ్యవసాయ అధికారి,సహాయకులు తమ హెడ్‌క్వార్టర్‌లలో రైతులకు అందుబాటులో ఉండాలని,మొంథా తుఫాన్ ఔట్రిచ్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ పంట నష్టాలు సంభవించిన వెంటనే రైతులు సంబంధిత వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జీవన్, వ్యవసాయ సహాయకులు అనుపమ,బిలాల్, గ్రామ పెద్దలు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# 'మొంథా' తుఫాన్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎమ్మెల్యే అప్రమత్తం

**చీరాల, పెన్ పవర్, అక్టోబర్ 28**

చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో ప్రజలను క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేస్తున్నారు. తుఫాన్ కారణంగా వరద ప్రభావం కలిగే ప్రాంతాలను పరిశీలించిన ఆయన, సెంటెన్స్ స్కూల్, చేనేతపురి కాలనీ, తోటవారిపాలెం, చంద్రమౌళి కాలనీ, దేశాయిపేట పంచాయితీ, నవజ్యోతి కాలనీ వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, ఏర్పాట్లను పరిశీలించి, స్థానికులతో భోజనం కూడా చేశారు. మెడికల్ సదుపాయాలు కూడా తనిఖీ చేశారు. తర్వాత చీరాల మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, కూటమి నాయకుల సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. లోటు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని శాసనసభ్యులు సూచిం చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆదేశాలు పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తప్పవు

## పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా




**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాను కారణంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు మంగళవారం నాడు సెలవు ప్రకటించబడినప్పటికీ, నమొంథా తుఫాన్ ప్రభావం – అప్రమత్తంగా ఉన్న పల్నాడు జిల్లా పోలీసులు నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28 : పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, రావిపాడు గ్రామంలో సెయింట్ మేరీస్ తెలుగు మాధ్యమ పాఠశాల వద్ద అతిపెద్ద చింతచెట్టు రోడ్డు కి అడ్డంగా నేలకొరిగింది. తుఫాన్ గాలులకు ప్రమాదవశాత్తు నేలకొరిగిన భారీ చింత చెట్టు. ఎప్పుడూ రద్దీగా ఉండే బైపాస్ రోడ్ లో చెట్టు కుప్పకోలే సమయంలో వాహనాలు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం. రాకపోకలకు అంతరాయం కలగడం వలన వెంటనే స్పందించిన నరసరావుపేట పోలీస్ యంత్రాంగం. మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ మేరీస్ తెలుగు మాధ్యమ పాఠశాల వద్ద రోడ్డు మీద నెలకొరిగిన చెట్టును నరసరావుపేట రూరల్ పోలీసులు వెంటనే తొలగించారు. మంగళవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో చెట్టు తుఫాన్ ప్రభావంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై సిహెచ్. కిషోర్ తన సిబ్బందితో అక్కడకు చేరుకుని (జె సి బి) యంత్ర సహాయంతో చెట్టును తొలగించి రాకపోకలు సజావుగా జరిగేలా చేశారు. జిల్లా ప్రజలు మొంథా తుఫాన్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ చర్యలు చేపట్టేందుకు పోలీసు శాఖ ఎప్పుడు ప్రజలకు చేరువలో ఉందని ఎస్పీ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు, నియంత్రణ కేంద్రం 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా పోలీసులకు ఎస్పీ సూచనలు జరిచేశారు. జిల్లాలోని చెరువులు, వాగులు, వంతెనల వద్ద పహారా ఏర్పాటు చేసి గస్తీ కొనసాగిస్తున్నామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించాలి అని ఇబ్బందికి తెలిపారు. వరదల పరిస్థితి, రహదారుల స్థితి తెలుసుకునేందుకు గమనిక కొనసాగించాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకొని తగ్గిన చర్యలు కొనసాగించాలన్నారు. పిడుగుపాట్ల సమయంలో చెట్ల కింద ఎవరు నిలబడవద్దు అని ప్రజలకు చెప్పారు. ఈదురు గాలులు, వర్షాల కారణంగా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలినపుడు వెంటనే తొలగించాలి అని ఆదేశించారు. రాకపోకలకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర అవసరాలకు యంత్రాలు, రెయిన్ కోట్లు, తాళ్లు, గొడ్డళ్లు, లైట్లు సిద్ధంగా ఉంచాలి అని సిబ్బందికి తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా పహారా బలపరచాలన్నారు. వర్షపు నీరు చేరిన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాల సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే డయల్ 100 లేదా 112 ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. రసరావుపేట పట్టణంలోని శ్రీ భవిష్య జూనియర్ కళాశాల యాజమాన్యం కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకుండా కళాశాల నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) మేడం ఆదేశాలపై మున్సిపల్ అధికారులు, సంబంధిత విభాగ సిబ్బంది వెంటనే కళాశాల వద్దకు చేరుకుని పరిశీలించారు. అక్కడ విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చుని చదువుకుంటూ ఉన్నట్లు గుర్తించారు. అధికారులు యాజమాన్యాన్ని ప్రశ్నించగా, వారు హాస్టల్ విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్డీఓ మేడం సూచనల మేరకు అధికారులు విద్యార్థులను స్వయంగా విచారించగా, వారు మేము హాస్టల్ విద్యార్థులమే అని సమాధానమిచ్చారు. అనంతరం అధికారులు కళాశాల యాజమాన్యానికి విద్యార్థులను వెంటనే తరగతి గదుల నుండి హాస్టల్ గదులకు పంపాలని, బయటకు రావద్దని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు విద్యార్థులను హాస్టల్‌కి తరలించగా, ఆ వివరాలను వెంటనే ఆర్డీఓ మేడం మరియు మున్సిపల్ కమిషనర్‌కి మొబైల్ ఫోన్ ద్వారా తెలియజేశారు. తదుపరి విచారణలో అధికారులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నప్పుడు, ఇలాగే ప్రతి ఆదివారం కూడా సాయంత్రం వరకు క్లాసులు నిర్వహిస్తున్నారు అని విద్యార్థులు వెల్లడించారు. అంతే కాకుండా ఆదివారం క్లాస్ లకు రాకపోతే రూ. 500 రూపాయలు జరిమానా విధిస్తామని యాజమాన్యం పిల్లలకు చెప్పి పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని తెలిసింది అన్నారు ఈ నేపథ్యంలో అధికారులు కళాశాల యాజమాన్యాన్ని కఠినంగా హెచ్చరించి, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడం సరికాదని స్పష్టంగా తెలియజేశారు. ఇకముందు ఇలాంటి చర్యలు కొనసాగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు కళాశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అన్నక్యాంటీన్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 28**

అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చుట్టగుంట దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్ల పరిసరాల్లో పెద్ద చెట్లు లేదా పాత గోడలు ఉంటే వర్షాలు, గాలుల వలన కూలిపోయే ప్రమాదం ఉన్నందున తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున ఈగలు, ఇతర క్రిమి కీటాకాలు రాకుండా డిస్ ఇన్ఫెక్షన్ చర్యలను చేపట్టాలన్నారు. అలాగే ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో పెద్దకాకాని పోలీస్ స్టేషన్ సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా డ్యూటీ.. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 28**




రాష్ట్రంలో ఏర్పడిన మొంథా తుఫాన్ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేర కు, గుంటూరు జిల్లా వ్యాప్తంగా నేషనల్ హైవేలు మీదుగా ప్రయాణిస్తున్న అన్ని హెవీ వాహనాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించబడింది. ఈ మేరకు 28.10.2025 రాత్రి 09.00 గంటల నుండి రేపటి వరకు గుంటూరు జిల్లా పెద్దకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని పళ్ళాలమ్మ చెరువు వద్ద పెద్దకాకాని పోలీస్ స్టేషన్ సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా డ్యూటీలో పాల్గొని, హైవే ద్వారా వస్తున్న హెవీ వాహనాలను సర్వీస్ రోడ్ వైపు మళ్లించడముతో పాటు, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం అవసరమైన చర్యలు చేపడతారు.

**ప్రజలకు మరియు వాహనదారులకు విజ్ఞప్తి:** తుఫాన్ సమయంలో అవసరం లేని ప్రయాణాలు చేయవద్దు. పోలీసు సూచనలను గౌరవించండి మరియు సహకరించండి. హెవీ వాహనాలు నేషనల్ హైవే మీదుగా ప్రయాణించకుండా ప్రయాణాలను వాయిదా వేసుకోండి. వాతావరణ పరిస్థితులు సద్దుమణిగే వరకు తుఫాన్ సంబంధిత అధికారిక ప్రకటనలు మరియు మార్గదర్శకాలను గమనించాలి. ఈ చర్యలు ప్రజల భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా చేపట్టబడినవి.

## చీరాల టౌన్‌లో పేకాట దాడి – ఆరుగురు అరెస్ట్


**చీరాల, పెన్ పవర్, అక్టోబర్ 28:**

చీరాల వన్‌టౌన్ పోలీసులు మంగళవారం రాత్రి బాల రెసిడెన్స్ లాడ్జ్‌పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేశారు. దాడి సందర్భంగా పోలీసులు వారి వద్ద నుంచి 41,250 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడిలో ఎస్సై రాజ్యలక్ష్మి, ఎస్బీ శ్రీనివాసరెడ్డి, బ్రహ్మం తదితర పోలీసులు పాల్గొన్నారు.



# నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జాశ్వంత్ రావు సీరియస్ వార్నింగ్

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**



నరసరావుపేట పురపాలకసంఘ పరిధిలో నాలుగు డివిజన్లలో పారిశుద్ధ కార్మికులకు ప్రతి రోజు ఉదయం 5:30 నిమిషములకు మస్టర్ వేసి ఆరు గంటలకు పనులు కేటాయించి వరుస క్రమంలో మధ్యాహ్నం ఒంటిగంట లోపల పూర్తిగా అన్ని వార్డుల యందు చెత్తా చెదారంలను ప్రతిరోజు తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు, పర్యావరణ కార్యదర్శులకు, మేస్త్రీలకు టెలి కాన్ఫరెన్స్ లో సీరియస్ వార్నింగ్ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ యం. జస్వంత్ రావు. అదేవిధంగా చెత్తతో నిండిన కంపాక్టర్ డబ్బాలను అవసరమైన ఎడల నిర్దిష్ట సమయంలో రెండుసార్లు తొలగించడం జరుగుతుందన్నారు. కంపాక్టర్లు ఏవైనా చిన్న చిన్న రిపేర్లు వచ్చిన యెడల యుద్ధ ప్రాతిపదికన వెంటనే మరమ్మత్తులు చేయించి ప్రజారోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు పొడి చెత్తను గుంటూరు జిందాల్ ప్లాంటునకు, తడి చెత్తను పిడుగురాళ్ల మహీంద్రా బయోటెక్ ప్లాంటునకు తరలించడం జరుగుతున్నదన్నారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ వీధులలో సంచరించు ఆవులు, గేదెలను వాటి యజమానులు వారి స్వంత స్థలములలో ఉంచుకొనవలసినదిగాను వాటిని వీధులయందు వదిలిన ఎడల ప్రమాదములు జరిగే అవకాశములు ఉన్నందున వీధులు అపరిశుభ్రపరచుచున్నందున అట్లు వీధులయందు వదిలిన ఎడల పెనాలిటీలు విధించబడునను అని చెప్పారు. ఇప్పటికే పలుమార్లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, మైక్ అనౌన్స్మెంట్, కరపత్రాల రూపంలో హెచ్చరించినను ఆవులు, గేదెల యజమానుల్లో ఎటువంటి ప్రతిస్పందనలు కనిపించుటలేదు. కావున ప్రధాన రహదారులు, షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్లలో ప్రజలకు ఆటంకం కలుగజేయుచు సంచరించుచున్నటువంటి ఆవులు, గేదెలను ప్రజారోగ్య రీత్యా వాటిని గుంటూరురోడ్డు నందలి కబేళా ట్యాంక్ లో ఏర్పాటు చేసినటువంటి బందెల దొడ్డిలో ఉంచి, వాటి యజమానులకు మొదటి జరిమానాగా రూ.1000 రూపాయలు, తిరిగి రెండవసారి అదే ఆవు వచ్చినట్లయితే రూ.5000 రూపాయలు జరిమానా విధించబడుతుంది. అవసరమైన ఎడల వాటన్నింటిని ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు పట్టణానికి దూరంగా గోశాలలకు తరలించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలకు చివరి సారిగా తెలియజేయడమైనది. అదేవిధంగా పట్టణంలోని వీధికుక్కల బెడదను తగ్గించుటకు గాను ఇటీవల గౌరవ సుప్రీంకోర్టు వారు వెలువరించిన ఉత్తర్వులు, ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు వాటిని (ఏ బి సి) %ఇ% (ఏ ఆర్ వి) కేంద్రాలకు తరలించి ప్రభుత్వం వారు గుర్తించి, ఎంపిక చేయబడిన ఏజెన్సీల వారి ద్వారా టీకాలు మరియు కుటుంబ నియంత్రణ ఆపరేషనులు నిర్వహించి తిరిగి వాటిని ఆయా ప్రాంతాలలోనే వదిలి వేయడం జరుగుతుంది. కావున ఎటువంటి అపోహలకు తావివ్వకుండా జంతు ప్రేమికులు, సీనియర్ సిటిజన్స్, ఎన్జీవో ప్రతినిధులు పట్టణ పురోభివృద్ధికి సహకరించాలని గౌరవ కమీషనర్ యం.జస్వంత్ రావు ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు.

# వేటపాలెం ఎస్సై జనార్ధన్ చురుకుదనంతో వేగంగా క్లియర్ అయిన పందిళ్లపల్లి రహదారి



**వేటపాలెం, పెన్ పవర్ ,అక్టోబర్ 28:**



పందిళ్లపల్లి గ్రామ రహదారిపై ఆకస్మాత్తుగా ఒక భారీ చెట్టు విరిగి పడడంతో రహదారి పూర్తిగా దిగ్బంధమైంది. వాహన రాకపోకలు ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమాచారం అందిన వెంటనే వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై జనార్ధన్ అత్యంత చురుకుగా స్పందించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా ట్రైనీ ఎస్సై జగ్జీవన్ మరియు పోలీసు సిబ్బందిని వెంట తీసుకుని స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తూ చెట్టును తొలగించే పనులను సమర్థవంతంగా సమన్వయం చేశారు. ఎస్సై జనార్ధన్ నాయకత్వంలో పోలీసులు క్షణం వృథా చేయకుండా చెట్టు కొమ్మలను తొలగించి రహదారిని పూర్తిగా స్వచ్ఛం చేశారు. కొద్ది గంటల్లోనే రహదారిపై వాహన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. గ్రామస్థులు ఎస్సై జనార్ధన్ చొరవ, చాకచక్యాన్ని మెచ్చుకున్నారు. “జనార్ధన్ తక్షణ స్పందనతో మా ఇబ్బందులను తొలగించారు. నిజమైన ప్రజాసేవకుడు ఎలా ఉండాలో ఆయన చూపించారు,” అని స్థానికులు ప్రశంసించారు. పోలీసు శాఖలో ఎస్సై జనార్ధన్ చూపించిన చొరవ, నాయకత్వం, సేవాభావం ప్రజల మన్ననలను పొందింది. ఈ సంఘటనతో వేటపాలెం పోలీసుల చురుకుదనం మరోసారి స్పష్టమైంది.

# వలస కార్మికులకు వసతి కల్పించిన తాసిల్దార్





**బల్లికురవ పెన్ పవర్ అక్టోబర్ 28**

స్థానిక బల్లికురవ మండల పరిధిలోని కొప్పరపాలెం గ్రామం నందు వరి పైరు నాటేందుకు కొల్లూరు మండల వాసులు తెనాలి రేపల్లె గ్రామస్తులు సుమారు సుమారు 20 కుటుంబాలు ఉపాధి కొరకు కొప్పరపాల గ్రామంలో అక్టోబర్ 23వ తేదీన రావటం జరిగినది . తుఫాను ప్రభావంతో ఉపాధి లేక కార్మికులు కొప్పర పాలెం గ్రామంలోని నిలిచిపోగా బల్లికురవ తాసిల్దార్ ఎంపీడీవో కుసుంకుమారి మరియు ప్రభుత్వ అధికారులు గ్రామ వీఆర్వోలు సచివాలయ సిబ్బంది చొరవతో కొప్పరపాలెం గ్రామం ఉన్నత పాఠశాల నందు కార్మికులకు నిత్యవసర వస్తువులు విద్యుత్ దీపాలు మరుగుదొడ్లు వంటి సదుపాయాలను ఏర్పాటు చేసి తమ వంతు సహాయ చర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్మికులకు ఎలాంటి అసౌకర్యాన్ని గురికాకుండా అధికారులు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు తగు సహాయ చర్యలకు అందుబాటులో ఉంటామని కార్మికులకు తెలిపారు.ఈ సందర్భంగా కుప్పరపాలెం గ్రామస్తులు అధికారులని అభినందించారు.

## కూటమి ప్రభుత్వం ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటుంది – ఆళ్ళ హరి



**పెన్ పవర్, గుంటూరు జిల్లా, అక్టోబర్ 27**

మొంథా తుఫాన్ ముంచుకొస్తున్న తరుణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నిరంతర పర్యవేక్షణలో ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తుఫాన్ నేపథ్యంలో ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదురుకునేందుకు సిద్ధంగా ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. మంగళవారం 22 వ డివిజన్ పరిధిలోని పీకలవాగు , వేణుగోపాలపురంతో పాటూ లోతట్టు ప్రాంతాలను కూటమి నాయకులు , సచివాలయం సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు రాత్రి నుంచి భారీ వర్షాలు కురిస్తే పీకలవాగు పొంగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో శ్రీనివాసరావుతోట చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలకు అచ్చయ్యడాబా సెంటర్లోని డీపీ పంక్షన్ హాల్ లో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు. ఆహారం,తాగునీరు,పాలు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రజలు బయపడవద్దని ,రాగలిగే 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి రావద్దని ఆళ్ళ హరి అన్నారు. నగర జనసేన కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా డివిజన్ టీడీపీ అధ్యక్షులు చింతకాయల వెంకట సాయి , కూటమి నేతలు , వడ్డే సుబ్బారావు , బియ్యం శ్రీను , మస్తాన్ వలి , నోడల్ ఆఫీసర్ సతీష్ , సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ పరిస్థితుల్లో అల్పాహార పంపిణీ

**వేటపాలెం, పెన్ పవర్, అక్టోబర్ 28**

వేటపాలెం మండలం పందిళ్ళపల్లి సుబ్బారావు బడి వద్ద తుఫాను ప్రభావంతో ఆహారం తయారు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, స్థానికులు తక్షణ సహాయం పొందేలా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చీరాల శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య సూచన మేరకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. అలాగే, తుఫాన్ షెల్టర్ వద్ద ఉన్న సచివాలయ సిబ్బంది కూడా స్థానికులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తి రామాంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ పోలకం చంద్రశేఖర్ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. స్థానికులు ఈ సహాయ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.



# జనసేవే ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు**





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**

నరసరావుపేట పట్టణ నడి ఒడ్డున ఉన్న శివుని బొమ్మ ను కార్తీక మాసం సందర్భంగా మంగళవారం ఉదయాన్నే ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శివుని దర్శనం చేసుకొని విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి ప్రార్ధనలు చేశారు. తదుపరి జోరు వానలో కూడా జీవనోపాధి కోసం కష్టపడుతున్న చిరు వ్యాపారస్తులు, చాయివాలాలు, ఆటో డ్రైవర్లు, పేపర్ బాయ్‌లు, కార్మికులను ఎమ్మెల్యే స్వయంగా కలసి వారిని పలకరించారు. వానను సైతం లెక్కచేయకుండా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్న వారిని ఆయన అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ : కష్టపడి పని చేసే ప్రతి వ్యక్తి సమాజానికి బలమైన ఆధారం. వారి అంకితభావం అందరికీ ఆదర్శం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కాంట్రాక్టర్ క్రాంతి కుమార్, టిడిపి నాయకులు అంకమ్మ చౌదరి, వెంకటేష్, పేపర్ బాయ్ పూజల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు

### – రిమాండ్ కు తరలింపు

**పెన్ పవర్ అక్టోబర్ 28 అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం కుందుర్రు గ్రామంలో ఈనెల రెండవ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో గట్ట ఆదినారాయణ తండ్రి బుల్లబ్బాయి అను అదే గ్రామానికి చెందిన కంచర్ల గణేష్ తండ్రి బ్రహ్మయ్య అను అతనిపై కత్తితో దాడి చేసి, గాయపరిచి పారిపోయాడు. విషయం తెలుసుకున్న సంతమాగులూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా విశ్వసనీయమైన సమాచారం మేరకు మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కత్తితో దాడి చేసినటువంటి గట్ట ఆదినారాయణ కొమ్మలపాడు నుండి కుందుర్రు వెళ్లే రోడ్డులో ఉన్న ఆటో స్టాండ్ వద్ద సంచరిస్తున్నట్లు తెలుసుకున్న సంతమాగులూరు ఎస్సై పట్టాభిరామయ్య ముద్దాయిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి అద్దంకి కోర్టులో హాజరు పరచగా కోర్టు ఆదినారాయణ కు రిమాండ్ విధించినట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు.

## మొంథా తుఫాన్ ముందస్తు జాగ్రత్తలు

### విద్యార్థుల భద్రతే ప్రాధాన్యం

**పల్నాడు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు**

**బుధవారం సెలవు ప్రకటించున జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**




**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**

పల్నాడు జిల్లాలో బుధవారం, అనగా 29వ తేదీన అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రత, విద్యార్థుల రక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంగళవారం కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సందర్భాల్లో మాత్రమే బయటకు రావాలని జిల్లా యంత్రాంగం సూచించింది. తల్లిదండ్రులు తమ పిల్లలను సురక్షితంగా ఉంచాలని, వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాల కింద నిలబడరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్ లేదా స్థానిక అధికారులను సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కంట్రోల్ రూమ్: పల్నాడు జిల్లా కలెక్టరేట్: 08647-252999, మున్సిపల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లు: నరసరావుపేట: 08647-222001, నరసరావుపేట: 9949067438.

# ఉదృత రూపం దాల్చుతున్న పులి వాగు

## రాకపోకలు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు.







**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

కొమరోలు మండలంలోని సూర వారి పల్లె, బాదినేని పల్లి గ్రామాలకు సమీపంలో ఉన్న పులి వాగు ఇటీవల కురుస్తున్న వర్షాలకు నిండి ఉధృత రూపం దాల్చుతున్నది. కొండలపై కురుస్తున్న భారీ వర్షపు నీరు కొండల దిగువన ఉన్న పులి వాగు లోనికి చేరుతున్నది. దీనితో గత వారం రోజులుగా పులి వాగు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నది. బాదినేని పల్లె ,సూరి వారి పల్లి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే రోడ్లపై పులి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందువల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి .అయితే ఉధృతంగా ప్రవహిస్తున్న పులి పులి వాగును అధిగమించి రాకపోకలు సాగించడం ప్రమాదకరమని అధికారులు ప్రజలకు హెచ్చరిస్తున్నారు. గత నాలుగు రోజులుగా పులి వాగు నీటిమట్టం రోజురోజుకు పెరుగుతున్నందువల్ల ప్రజలు, ఆందోళన చెందుతున్నారు. ప్రజల రాకపోకలను అడ్డుకునేందుకు మండల స్పెషల్ అధికారి ఆదేశాల మేరకు, రెవెన్యూ ,పంచాయతీరాజ్ ,పోలీస్ అధికారులు తమ సిబ్బందిని రాత్రింబవళ్లు కాపలాగా పెట్టారు. మంగళవారం వాగు కు మరింత నీరు చేరడంతో రోడ్డు అంచులో ఉన్న దిమ్మెలను ముంచేస్తూ నీరు రోడ్డుపైకి వస్తున్నది .దీనితో ప్రజలను ప్రమాదం నుంచి కాపాడేందుకు బాదినేనిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డి, సూరవారి పల్లి వీఆర్ఏ రాజేశ్వరి కూలీల సహాయంతో రోడ్డుకు అడ్డంగా కంప వేయించారు. ఇక కొమరోలు మండల స్పెషల్ అధికారి ఆంజనేయులు ,తాసిల్దార్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ,ఎంపీడీవో సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, కొమరోలు 3 విఆర్ఓ రమణారావు, సురవారిపల్లె విఆర్ఓ రాజేశ్వరి ఎస్సై నాగరాజు కానిస్టేబుల్ నారాయణ తదితరులు పులి వాగు వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించి ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను ప్రభావంతో మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుసే అవకాశాలు ఉన్నాయని,పెనుగాలులు కూడా వీచే అవకాశాలు ఉన్నందువల్ల, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాధ్యమైనంత వరకు ఇల్లు వదిలి బయటకు రావద్దని వారు ప్రజలను హెచ్చరిస్తూ విజ్ఞప్తి చేశారు. పులివాగు రోడ్డుపై అడ్డంగా ప్రవహిస్తున్నదని, అందువల్ల రోడ్డుపై ప్రజలు రాకపోకలు సాగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాగు వద్ద కాపలాగా ఉంటున్న సిబ్బందిని అధికారులు ఆదేశించారు. గతంలో పులి వాగులో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు కూడా తొందరపాటు, సాహసాలు విడనాడి అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పులి వాగును సందర్శించిన అధికారులకు బాధినేనిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డి సౌకర్యాలు కల్పించారు.

## కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించిన డిడిఓ శ్రీనివాసరెడ్డి






**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 28**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం డిడిఓ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆయనతో పాటు తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.తుఫాన్ ప్రభావం నేపథ్యంలో విద్యార్థినిల వసతులు మరియు భవనాల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకునేందుకు అధికారులు ప్రతి విభాగాన్ని పరిశీలించారు. విద్యార్థినీలను, సిబ్బందిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వసతి గృహాలు, వంటశాల, భోజనశాల, తరగతి గదులను పరిశీలించి తుఫాను ప్రభావం వలన తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిడిఓ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా మండల వ్యాప్తంగా వర్షాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి సమయంలో విద్యార్థినిల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు విద్యాలయ భవనాలపై ఎటువంటి లీకేజీలు, చెట్ల ప్రమాదాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన సదుపాయాలను అందించేందుకు మండల అధికారులకు సమాచారాన్ని అందించాలని అన్నారు.తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా విద్యార్థినిలు నిర్బంధంగా సురక్షితంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## రైతులు పంటల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి**

**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 28**

గత వారం రోజుల నుండి కురుస్తున్న అధిక వర్షాల వల్ల రైతులు తాము సాగు చేసిన పంటల పట్ల అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం నాడు ఆయన మండలంలోని సలక నూతల, కొండాయ పాలెం, మూగచింతల గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. అలాగే ఆయా పంటల పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న అధిక వర్షాలతో పంట పొలాల్లో ఎక్కువ నీరు నిలువ ఉండే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం సాగులో ఉన్న కంది, పొగాకు, సజ్జ తదితర పంటల్లో నీరు బయటకు వెళ్లే విధంగా రైతులు చూడాలని ఆయన సూచించారు. రైతులు తాము సాగు చేసిన పంటల పట్ల ఎటు వంటి సలహాలు సూచనలు కావాలన్నా, తమతో గాని తమ సిబ్బందితో గాని సంప్రదించాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి కోరారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ కేజీబీవీ విద్యార్థినీల ప్రతిభా

**అభినందించిన ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మరియు విద్యాలయ సిబ్బంది**

**సి.ఎస్.పురం, పెన్ పవర్ అక్టోబర్ 28**

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినీలు తమ ప్రతిభతో విజయం సాధించారు విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ 2025 పోటీలలో జానపద నృత్య (ఫోక్ డ్యాన్స్) విభాగంలో పూజా గ్రూప్ రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించి విశేషంగా రాణించింది.విజేత విద్యార్థినీలకు రాష్ట్ర స్థాయి వేదికపై బహుమతులు ప్రదానం చేయగా, ఈ విజయంతో విద్యాలయం అంతా ఆనందభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మరియు విద్యాలయ సిబ్బంది మాట్లాడుతూ మా విద్యార్థినీలు ప్రదర్శించిన నైపుణ్యం అభినందనీయమైనదని. పోటీలలో పాల్గొని విజయం సాధించడానికి విద్యాలయ హిందీ ఉపాధ్యాయురాలు టి అనిత ప్రోత్సాహం, శిక్షణ, కృషి కీలక పాత్ర పోషించారని ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ విజయంతో కేజీబీవీ విద్యార్థినిలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీలు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు


**చిన్నగంజాం,పెన్ పవర్, అక్టోబర్ 28**

మండలంలోని చిన్నగంజాం-పేదగంజాం రోడ్డపై మద్రాస్ కాలువ నుండి సముద్రనికి గల కాలువ వంతేన ప్రమాదకర స్థితిలో వుండి గండి పడి వరద పోంగి పోర్లే అవకాశం వున్నందున మండల తహశీల్దార్ ప్రభాకరరావు, మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య,సీనియర్ తెదేపా నాయకులు ఆసోది సుబ్బారెడ్డి,సర్పంచ్ నక్కల కృష్ణ, కోకి ఉదయ భాస్కర్ రెడ్డి, వాటుపల్లి ఏడుకొండలు, సందు శ్రీనువాసరావు పరిశించిన అనంతరం యుద్ధ ప్రాతిపదికన పెద్ద కర్రలతో,ఇసక బస్తాలతో పటిష్టంగా మరమ్మతులు పూర్తిచేయించారు.ఇ కార్యక్రమంలో ఆసోది వెంకటఅంజి రెడ్డి, గడ్డం కోటయ్య , వీఆర్వో డానియల్ తదితరులు పాల్గొన్నారు.



## తాడేమ్మ వారి చెరువు అలుగులో పూడిక తీయించిన టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

### భారీ వర్షాలకు నిండిన తాడేమ్మ వారి చెరువు.





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన తాడేమ్మ వారి చెరువు కు సంబంధించిన అలుగు చిల్ల చెట్లతో నిండి పూడిపోవడంతో చెరువు కట్టకు ప్రమాదం ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు తాడేమ్మ వారి చెరువు నిండింది. అయితే చెరువుకు చేరుతున్న అదనపు నీరు అలుగు ద్వారా బయటకు వెళ్ళవలసి ఉండగా, గత నాలుగు సంవత్సరాలుగా చెరువు కట్ట, అలుగు పరిస్థితి గురించి పట్టించుకునే వారి లేకపోవడంతో చెరువు కట్ట బలహీనంగా మారిందని, అలుగునిండా ముళ్ళపొదులు పెరిగిపోవడంతో చెరువుకు చేరిన అదనపు నీరు బయటకు వెళ్లేందుకు వీలు కలవడం లేదని ఆ గ్రామస్తులు చెప్పారు. దీనితో మరింత నీరు చేరితే బలహీనంగా ఉన్న కట్టకు గండ్లు పడి కట్ట తెగిపోతుందని, తద్వారా నీరంతా వృధాగా పోవడమే కాకుండా చెరువు దిగువన ఉన్న పెంచికలపాడు గ్రామంపై ,పొలాలపై పడుతుందని ఆ గ్రామస్తులు తెలిపారు .చెరువు పరిస్థితి తెలుసుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ జెసిబి తో చెరువు వద్దకు వెళ్లి గత రెండు రోజులుగా శ్రమించి అలుగులో దట్టంగా పెరిగి ఉన్న ముళ్లపొదలను, మట్టి దిబ్బలను, రాళ్లను పెకిలించి తీయించారు . దీనితో చెరువులోకి చేరుతున్న అదనపు నీరు సాఫీగా బయటకు వెళ్ళిపోతున్నదని ,ఈ కారణంగా చెరువు కట్టకు గండ్లు పడే ప్రమాదం తప్పిందని వెంకటేశ్వర్లు యాదవ్ చెప్పారు. ప్రమాదకరంగా మారిన చెరువు కు మరమ్మతులు చేయించి చెరువును కాపాడిన వెంకటేశ్వర్లు యాదవ్ ను తాటిచెర్ల గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అభినందించారు. గత నాలుగైదు సంవత్సరాలుగా తాడేమ్మ వారి చెరువుకు ఎలాంటి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేయకపోవడం వలన చెరువు పరిస్థితి అధ్వాన్నంగా మారి ప్రమాదకర పరిస్థితి నెలకొన్నదని వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సకాలంలో అలుగులో పెరిగిన చిల్లచెట్లను తొలగిస్తూ వచ్చి ఉంటే ,ఇలాంటి ప్రమాదకర పరిస్థితి ఏర్పడి ఉండేది కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

## గోమాతకు ఘనంగా అంత్యక్రియలు



**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 28**

గోమాతకు ఘనంగా అంత్యక్రియలు జరిపిన సంఘటన మండలంలోని ఈగల పాడు గ్రామంలో జరిగింది. ఆ గ్రామంలోని రామాలయానికి అంకితం చేసిన ఒక గోవు సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించింది. కార్తీక మాసం మొదటి సోమవారం నాడు చనిపోయిన రామాలయానికి చెందిన గోమాతను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో, వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పూజా అధికారి కార్యక్రమాలు నిర్వహించి, సకల లాంచనాలతో గోమాతను గ్రామంలో ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు. సుమారు 16 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన పెదరామిరెడ్డి అనే రైతు గోమాతను గ్రామంలోని రామాలయానికి అంకితం ఇచ్చారు. తమ గ్రామంలోని రామాలయానికి చెందిన గోమాత మరణించడం పట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.

## అప్రమత్తమైన విద్యుత్ శాఖ....

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మరింత తీవ్ర రూపం దాల్చి పెను తుఫాన్ గా మారనుంది. సోమవారం ఉదయం 9 గంటల నుండి వర్షాలు మొదలయ్యాయి. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఈ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైల ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించడంతో ఏపీఎస్ డిసిఎల్ ఉన్నతాధికారులు, ఏడిఈ శ్రీధర్ ఆదేశాల మేరకు ఆలమూరు మండలంలో ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. విద్యుత్ తీగలపై ఉన్న కొమ్మలను ఇప్పటికే తొలగించారు. విద్యుత్ స్తంభాలతో పాటు క్రేన్లను కూడా అందుబాటులో ఉంచారు. విపరీతమైన గాలులు వీస్తున్నప్పుడు ఎవ్వరూ బయటకు రావొద్దు. చెట్లు కింద, కరెంటు స్తంభాలు వద్ద ఉండవద్దని, తడి చేతులతో స్విచ్లు వెయ్యవద్దని వారు హెచ్చరించారు. ఏ క్షణంలోనైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో అందించనునట్లు వారు వెల్లడించారు. మీ మీ గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడితే వెంటనే సమీపంలో గల లైన్ మేన్ లకు సమాచారం అందించాలని అన్నారు. కొన్ని సమయాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడవచ్చునని ముందుగా కొవ్వొత్తులు ఉంచుకోవాలని తెలిపారు.

## బ్యాంకుల ప్రారంభానికి తుఫాను అడ్డంకి

**గుంటూరు, అక్టోబరు 28, పెన్ పవర్:** :భారీ తుఫాన్ ఏపీని భయపెడుతోంది. ప్రచండ వాయుగుండం తీరానికి దగ్గరవుతోంది. 13 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోంది. వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు ప్రారంభం అయ్యాయి. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అన్ని జిల్లాలను అప్రమత్తం చేసింది. అయితే కీలకమైన కొన్ని కార్యక్రమాలను వాయిదా వేసింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యంగా అమరావతి రాజధానిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఒక కార్యక్రమం వాయిదా పడడం కాస్త ఇబ్బందికరమే. ఇప్పటివరకు అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందనగా తుఫాను ప్రభావంతో కార్యక్రమం నిలిచిపోయింది.అమరావతి రాజధాని లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు ఎకరాల స్థలంలో ప్రధాన కార్యాలయం నిర్మాణానికి ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద 12 కోట్ల రూపాయలకు భూమిని కొనుగోలు చేసింది. మరోవైపు ప్రధానమైన 12 బ్యాంకులు తమ ప్రాంతీయ కార్యాలయ భవనాలను ఒకే చోట నిర్మాణం చేపట్టాలని భావించాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో శంకుస్థాపన పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అనుకున్నాయి. ఇది ఒక విధంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధానికి పూర్తిగా భరోసా ఇచ్చినట్టు అవుతుంది. బ్యాంకు కార్యాలయాలు అంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తాయి. అందునా రిజర్వ్ బ్యాంకు అమరావతిలో భవన నిర్మాణానికి దిగిందంటే.. ఇక రాజధానిని ఎవరు కదిలించలేరన్న ధీమా వచ్చేది. ఈ బ్యాంకుల ద్వారా అమరావతికి తమ మద్దతు సంపూర? స్థాయిలో ఉందని కేంద్రం సంకేతాలు పంపింది. అయితే తుఫాను పుణ్యమా అని ఈ కార్యక్రమం వాయిదా పడింది.అమరావతిలో రిజర్వు బ్యాంకు తో పాటు 12 ప్రధాన బ్యాంకుల కార్యాలయాల నిర్మాణం పనులను వేడుకగా ప్రారంభించి సరికొత్తగా సంకేతాలు పంపాలని చూసింది కేంద్ర ప్రభుత్వం. ఇది పూర్తిగా కేంద్రం ఆధీనంలో జరుగుతున్న కార్యక్రమం. కానీ అమరావతికి చంద్రబాబు సర్కార్ ఎనలేని ప్రాధాన్యమిస్తున్న ద ృష్ట్యా.. ఇప్పటికీ అమరావతిపై వైసీపీ విషం చిమ్ముతూనే ఉంది. దాని దూకుడుకు కళ్లెం వేయాలంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గా ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థలను ప్రారంభించి.. సరైన సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. గాని దానికి తీవ్ర తుఫాను అడ్డంకిగా నిలిచింది.

## కునుకు లేకుండా చేస్తున్న నకిలీ మద్యం కేసు

**తిరుపతి, అక్టోబరు 28, పెన్ పవర్:** ఎవరైనా తప్పు చేయకపోతే నిశ్చింతగా ఉంటారు. తమ తప్పు లేదనుకుంటే దాని గురించి మాట్లాడరు. అయితే ఒకవేళ తప్పు చేసి దొరికిపోతామన్న వారు మాత్రం సందడి చేస్తుంటారు. ఇప్పుడు అటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు మాజీ మంత్రి జోగి రమేష్. నకిలీ మద్యం కుంభకోణంలో అసలు నిందితుడు అద్దేపల్లి జనార్దన్ రావు మాజీ మంత్రి జోగి రమేష్ పేరు ప్రస్తావించిన నాటి నుంచి ఆయన చేస్తున్న హడావిడి అంతా కాదు. జోగి రమేష్ ప్రోత్సాహంతోనే తాము కల్తీ మద్యం తయారు చేసినట్లు అద్దేపల్లి జనార్దన్ రావు స్పష్టం చేశారు. కానీ తనకు ఆయన ఎవరో తెలియదని బుకాయించారు జోగి రమేష్. కానీ అదే జనార్దన్ రావుతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు ఒక్కొక్కటి బయటకు రావడంతో జోగి రమేష్ లో ఆందోళన ప్రారంభం అయింది. అయితే ఇప్పుడు దేవుడి ఎదుట ప్రమాణాలతో బయటపడేందుకు జోగి రమేష్ ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం డంప్ వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నేత ృత్వంలోనే ఎక్సైజ్ శాఖ అక్కడ డంపును పట్టుకుంది. దాంతో తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్కు సంబంధం ఉందన్న ఆరోపణలు వచ్చిన గంటల వ్యవధిలోనే హై కమాండ్ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆ మరుసటి రోజు ఇబ్రహీంపట్నంలో సాక్షి మీడియా వేదికగా చేసుకుని నకిలీ మద్యం డంపును బయట ప్రపంచానికి చూపించారు జోగి రమేష్. అయితే అదంతా ఒక వ్యూహం ప్రకారం చేసిందంటూ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు బయట పెట్టడంతో ట్విస్ట్ మొదలైంది. అప్పటినుంచి జోగి రమేష్ హడావిడి ప్రారంభం అయింది.తనకు సన్నిహితుడు అద్దేపల్లి జనార్దన్ రావు అని జోగి రమేష్ మరిచిపోయారు. తిరిగి ఆయన ఎవరు అంటూ ప్రశ్నించారు. తంబళ్లపల్లె కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్దన్ రావు డంపు బయటపడే సరికి ఆఫ్రికాలో ఉన్నారు. అయితే తన పేరు బయట పెట్టడాన్ని సహించుకోలేక ఆయన తనకు తాను లొంగిపోయేందుకు వచ్చారు. గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కల్తీ మద్యం తనతో తయారు చేయించి.. ఇప్పుడు వారు పక్కకు తప్పుకొని తనను కేసుల్లో ఇరికించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు జనార్దన్ రావు. ఒక సెల్ఫీ వీడియో కూడా విడుదల చేశారు. వైసీపీ హయాంలో జోగి రమేష్ ప్రోత్సాహంతో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం చేసిన విషయాన్ని కూడా వెల్లడించారు. ఇప్పుడు కూడా తంబళ్లపల్లెలో మద్యం తయారు చేయించి.. చంద్రబాబుతో పాటు లోకేష్ కు చెడ్డ పేరు తేవాలన్నదే ప్లాన్ అని బయటకు వెల్లడించారు అద్దేపల్లి జనార్దన్ రావు. ఈ కేసులో ఇప్పుడు ప్రధాన నిందితుడిగా మాజీ మంత్రి జోగి రమేష్ మారిపోయే అవకాశం ఉంది. అప్పటి నుంచి తనకు ఆ అద్దేపల్లి జనార్దన్ రావు ఎవరో తెలియదు అంటూ చెప్పుకొస్తున్నారు. కానీ అద్దేపల్లి జనార్దన్ రావు మనవాడే అని స్వయంగా జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు.. చాలా సందరాల్లో ఆయనతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. అయినా సరే తనకు జనార్దన్ రావు తో సంబంధం లేదని.. దుర్గామాత వద్ద ప్రమాణం చేస్తానని చెప్పి ఈరోజు విజయవాడ వచ్చారు. తనకు సంబంధం లేదని ప్రమాణం చేశారు. తన సవాల్ ను చంద్రబాబు, లోకేష్ స్వీకరించలేదని చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటికే నకిలీ మద్యం వ్యవహారంలో జోగి రమేష్ పాత్రను పోలీసులు పూర్తిస్థాయిలో అద్దేపల్లి జనార్దన్ రావు నుంచి సేకరించినట్లు తెలుస్తోంది. తన అరెస్టు తప్పదన్న భయంతోనే జోగి రమేష్ ఇలా ప్రమాణాల పాటు పట్టినట్లు ప్రచారం సాగుతోంది.

### జనగామలో పగటి వేషగాళ్లు

## కోతుల కట్టడికి చింపాంజీలు

**వరంగల్ అక్టోబరు 28, పెన్ పవర్:** కోతుల బెడద నుండి విముక్తి కోసం మున్సిపల్ అధికారులు మెదడుకు పదును పెడుతున్నారు..ఇంతకు మించిన మార్గం లేదని సరికొత్త ఆలోచనలతో కోతులను భయపెట్టి తరిమేందుకు వింత వింత వేషాలు వేయాల్సివస్తుంది..ఈ మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా కోతులను తరిమేసేందుకు సిబ్బందిని నియమించి వారికి చింపాంజీ వేషం వేసి పట్టణమంతా తిప్పుతున్నారు.. చింపాంజీ వేషధారణతో కోతులను తరిమేసి తాత్కాలికఉపశమనం పొందుతున్నారు.. మున్సిపల్ సిబ్బంది పగటి వేషాలు, చింపాంజీ వేషధారణ అక్కడ పట్టణమంతా హాట్ టాపిక్ గా మారింది.. ఇప్పటివరకు మనుషలను భయపెట్టే చింపాంజీలని మాత్రమే చూశాం.. కానీఇక్కడ మాత్రం కోతులను భయపెట్టేందుకు మున్సిపల్ సిబ్బంది పగటివేషాలు వేయాల్సి వచ్చింది.. చింపాంజీ మాస్కుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి మాస్కులు ధరించాల్సిన దుస్థితి ఏర్పడింది.. చింపాంజీవేషాలు వేసుకున్న జనగామ మున్సిపల్ సిబ్బంది కోతులను పరుగులు పెట్టిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నానా తంటాలు పడుతున్నారు.జనగామ పట్టణం చుట్టూ గుట్టలు ఎక్కువగా ఉండటంతో కోతుల బెడదవిపరీతంగా పెరిగిపోయింది. వేలాది కోతులు పట్టణ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.. ఇళ్లలోకి చొరబడి రక్కి గాయపరుస్తున్నాయి.. ఒంటరిగా తిరగలేని పరిస్థితి నెలకొంది.. ఈ నేపథ్యంలో ప్రజల నుండి ఫిర్యాదులువెల్లువెత్తాయి.. కోతుల నుండి మా ప్రాణాలు కాపాడండి మొర్రో అని వేడుకుంటున్నారు.. వానరసేనల దాడుల నుండి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు జనగామ మున్సిపల్ శాఖ అధికారులు ఇంతకు మించిన మార్గంకనిపించలేదు.. వినూత్న ప్రయోగం సతాలీతాలను ఇస్తుంది.. మున్సిపల్ కమిషనర్ కు వచ్చిన ఆలోచనతో కోతులను భయపెట్టేందుకు చింపాంజీ రూపంలో సిబ్బందికి వేషాలు వేయించారు.. ప్రత్యేకంగా నిధులువెచ్చించి చింపాంజీ మాస్క్ లు తెప్పించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతులను పరుగులు పెట్టిస్తున్నారు.. ఎక్కువగా కోతులు సంచరించే బతుకమ్మకుంటతో పాటు, అన్నికాలనీలో ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతుల వెంట పడుతున్నారు.చివరకు మున్సిపల్ అధికారుల ప్రయత్నం ఫలించింది.. చింపాంజీ వేషధారణలో సిబ్బంది పరుగులు పెడుతూ.. కోతులను హడలెత్తిపోయేలాచేస్తున్నాయి.. చింపాంజీ వేషధారణలో మున్సిపల్ సిబ్బంది చేస్తున్న హావభావాలు.. చేష్టలు చూసి భయంతో కోతులు తుర్రుమని పారిపోతున్నాయి.. సిబ్బందికి వేషాలు ధరించడం కాస్త ఇబ్బందిగా ఉన్న కోతులనుండి ప్రజలకు విముక్తి లభించడంతో అధికారులు సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు.. ఈ ఐడియా అదుర్స్ అని ప్రజలు అంటుంటే%ా%కోతుల సమస్య పరిష్కారానికి మాకు ఇంతకు మించిన మార్గం కనిపించలేదని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు.

# రిజర్వ్డ్ నియోజకవర్గాలపై ఫోకస్..

**విజయవాడ, అక్టోబరు 28, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే.. రిజర్వ్ డ్ నియోజకవర్గాలపై అగ్రవరా?ల ఆధిపత్యం కొనసాగుతుంది. అది వైసీపీ కావచ్చు. టీడీపీ కావచ్చు. మరేదైనా పార్టీ కావచ్చు. గత కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నదిదే. రాజ్యాంగం ప్రకారం రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో వారిని మాత్రమే అభ్యర్థిగా ఎంపిక చేయాల్సి ఉన్నందున వారిని తప్పనిసరి పరిస్థితుల్లో ఎంపిక చేస్తున్నారు. గెలిచిన తర్వాత అధికారంలో ఉన్న పార్టీకి చెందిన అగ్రకులానికి చెందిన నేతల ఆధిపత్యం ఆ నియోజకవర్గాల్లో ఉండటం, ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు నామమాత్రంగా మిగిలిపోవడం కొన్ని దశాబ్దాల నుంచి జరుగుతున్న తంతు ఇదే. దీనికి ఏ ఒక్క రాజకీయ పార్టీ మినహాయింపు కాదు. ఎన్నికల ప్రచారంలో మాత్రం ఎస్సీ, ఎస్టీ ఓట్ల కోసం వారి వెంట పరుగులు తీస్తారు. గెలిచిన తర్వాత మాత్రం అక్కడ వారిని నామమాత్రంగానే మిగిలేలా చేస్తారు నాడు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కర్నూలు జిల్లాలోని నందికొట్కూరులో

బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, కోడుమూరులో కోట్ల విషు?వర్ధన్ రెడ్డి, పాడేరు, రంపచోడవరంలో అనంతబాబు కావచ్చు.. ఇలా అనేక చోట్ల నాడు ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడ్డారు. తమ గోడును అధినాయకత్వానికి చెప్పుకున్నా కూడా ఫలితం కనిపించ లేదు. జగన్ జోక్యం చేసుకున్నప్పటికీ, అక్కడ వారిదే ఆధిపత్యం కావడంతో ఎమ్మెల్యేలనే సర్దుకు పోవాలని బుజ్జగించి పంపారని చెబుతారు. నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టులు, ఇతర విషయాల్లో అక్కడి అగ్రకులాలకు చెందిన నేతలు చెప్పిన మాటే చెల్లుబాటు అవుతుంది. అధికారులు కూడా వారి మాటలనే శిరోధార్యంగా భావిస్తారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలను లెక్క చేయరు. ఇక టీడీపీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. కొవ్వూరు నియోజకవర్గంలో జవహర్ కు టీడీపీకి చెందిన అక్కడ అగ్రకులానికి చెందిన నేతలు ఆధిపత్యం వహించారు. చివరకు ఆయనకు టిక్కెట్ దక్కకుండా చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాటి మంత్రి, ఎమ్మెల్యేగా ఎన్నికైన ఐఆర్ఎస్ అధికారి రావెల కిశోర్ బాబుపై అక్కడ కమ్మ సామాజికవర్గం నేతలు పట్టుబట్టి బయటకు పంపారు. ఎవరో ఒకరో ఇద్దరో తప్పించి ఎవరూ ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు వారిని కాదని ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. తాజాగా తిరువూరు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కూడా ఇదే కోవకు చెందినవిగా భావిస్తున్నారు. కొలికపూడి శ్రీనివాసరావుపై ఎంపీ కేశినేని చిన్ని ఆధిపత్యం చూస్తుంటే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు కావస్తున్నా దీనికి మాత్రం తెరపడే అవకాశం కనిపించడం లేదన్న ఆవేదన అందరిలోనూ వ్యక్తమవుతుంది.

# అమరావతి కేంద్రంగా మరో జిల్లా

**విజయవాడ, అక్టోబరు 28, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్లో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుతో పాటు పేర్ల మార్పుపై ప్రభుత్వం చేపట్టిన కసరత్తు చివరి దశకు వచ్చింది. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం మధ్యాహ్నాం సీఎం చంద్రబాబుతో సమావేశం కానుంది. ఈ కీలక భేటీలో జిల్లాల సరిహద్దులు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు, పేర్ల మార్పుపై రాష్ట్రవ్యాప్తంగా అందిన అర్జీలు, వినతులపై చర్చిస్తారు. సీఎం చంద్రబాబు సూచనలు తీసుకుని మంత్రివర్గ ఉపసంఘం తుది నివేదికను రూపొందించనుంది. కొత్త జిల్లాలు, మండలాలు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించిన ఈ నివేదికను నవంబరు 7వ తేదీన జరిగే ఏపీ కేబినెట్ భేటీలో చర్చించి ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఆ తరువాత ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, చివరగా గెజిట్ను విడుదల చేస్తారు. జనగణన ప్రక్రియ ఉన్న కారణంగ ఈ మొత్తం ప్రక్రియను డిసెంబరు 31వ తేదీ లోగానే పూర్తిచేయాలని కూటమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్, మండల, గ్రామ సరిహద్దులు, పేర్ల మార్పుపై ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆగస్టు 13న తొలి సమావేశం నిర్వహించి, అనంతరం జిల్లాల వారీగా ప్రజలు, వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించింది. ఇటీవల జరిగిన భేటీలో అందిన అన్ని అర్జీలపై చర్చించి, జిల్లాల అధికారుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం, చింతూరు డివిజన్లతోపాటు 4 విలీన మండలాలతో జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం నుంచి జిల్లా కేంద్రమైన పాడేరుకు 187 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. అలాగే, అమరావతి కేంద్రంగా పల్నాడు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు ప్రతిపాదన ఉంది. సచివాలయం, అసెంబ్లీ, కొత్త భవనాల నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో శాంతిభద్రతల నిర్వహణ, ప్రొటోకాల్ విధుల పెరుగుదలను ద ృష్టిలో ఉంచుకుని అమరావతిని కొత్త జిల్లా ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీటితో పాటు మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాల నివేదికను కూడా సమర్పించనున్నారు.మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా మార్కాపురం కేంద్రంగా కనిగిరి, గిద్దలూరు, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటుకు ఉపసంఘం సిఫార్సు చేసింది. అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే అంశంపై స్థానిక ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలనే ప్రతిపాదన ఉంది. రామాయపట్నం పోర్టు ఏర్పాటు చేస్తున్నారు



కనుక కందుకూరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొనసాగించాలా? లేక ప్రకాశం జిల్లాలో చేర్చాలా? అనే అంశంపై రేపు సమావేశంలో డిసైడ్ చేయనున్నారు.
అద్దంకి, మడకశిర సహా సుమారు 10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పరిపాలనా సౌలభ్యం మేరకు, ఒక నియోజకవర్గం రెండు, 3 రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉంటే ఒకే నియోజకవర్గ పరిధిలోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదోని మండలంలో జనాభా ఎక్కువగా ఉన్నందున, ఈ మండలాన్ని విభజించాలని ప్రజల వినతులపైనా నిర?యం తీసుకోవాల్సి ఉంది. మండపేట, కొత్తపేట, ఎస్.కోట సహా కొన్ని నియోజకవర్గాలను మరో జిల్లాకు మార్చాలనే ప్రతిపాదనలు ఉపసంఘం సీఎం ద ృష్టికి తీసుకెళ్లనుంది.

### న్యూఇయర్ కు ముందే ప్రకటన

న్యూఇయర్కు కొత్తగా ఆరు జిల్లాలు. తెలంగాణ నుంచి ఏపీ విడిపోయిన తర్వాత 13 జిల్లాలు ఉండేవి. దాన్ని జగన్ సర్కార్ 26 జిల్లాలుగా మార్చింది. జిల్లా కేంద్రాలు, సరిహద్దులు, జిల్లాల పేర్లపై వివాదం రగడ నలుగుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి వివిధ జిల్లాల నుంచి ఎక్కువగా వినతులు వచ్చాయి. వాటిలో కొత్త జిల్లాల ఏర్పాటు వ్యవహారం ఉంది. దీనిపై చంద్రబాబు ప్రభుత్వం ద ృష్టి సారించిందని తెలుస్తోంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. వచ్చే ఏడాది నుంచి కేంద్రప్రభుత్వం జనగణన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో 2026 జనవరి ఒకటి నుంచి 2027 మార్చి చివరకు వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్ల మార్పుకు ఎలాంటి అవకాశం ఉండదు. ఈ పని చేసినా ఈ ఏడాది డిసెంబర్ 31లోగా చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎన్నికల హడావుడి నెలకొననుంది, ఆ తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటు చేయడం దాదాపు అసాధ్యం. ఉత్తరాంధ్ర-సీమలో ఒకొక్కటి. ఈలోగా ఆ పని చేయాలన్నది కూటమి ప్రభుత్వం ఆలోచన. దీని ఆధారంగా చకచకా అడుగులు వేస్తోంది. తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్.. జనాభా, భౌగోళికంగా పెద్దది. ప్రస్తుతం 26 జిల్లాలు ఉన్నాయి. వీటిని 32 జిల్లాలుగా చేయాలని ప్లాన్ చేస్తోంది కూటమి సర్కార్. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త జిల్లాలపై సాధ్యాసాధ్యాలపై ద ృష్టి సారించింది. ఇప్పటికే వివిధ జిల్లాల ప్రజల నుంచి వినతులు స్వీకరించింది కేబినెట్ సబ్ కమిటీ. కొన్ని జిల్లాలు విస్తీర? పరంగా పెద్దదిగా ఉన్నాయి. జిల్లా కేంద్రాలకు రాకపోకలకు సుదూరంగా ఉండడం దీనికి కారణమైంది. వాటిపై ఇప్పుడు చంద్రబాబు సర్కార్ ఫోకస్ చేసింది. న్యూఇయర్ లోపు కొత్తగా ఆరు జిల్లాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఉమ్మడి శ్రీకాకుళం నుంచి పలాస, ప్రకాశం నుంచి మార్కాపురం, చిత్తూరు జిల్లా మదనపల్లె, నెల్లూరు నుంచి గూడూరు, కడప నుంచి రాజంపేట, గుంటూరు నుంచి అమరావతి కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది. దీనిపై కొన్నాళ్లు ప్రచారం సాగుతోంది కూడా. ఈ రెండు నెలల్లో మంత్రివర్గం ఉప సంఘం ఇచ్చే నివేదికను కేబినెట్లో పెట్టి చర్చించనుంది. ఈ రెండు నెలల్లో కొత్త జిల్లాల వ్యవహారానికి ఫుల్స్టాప్ పెట్టాలని భావిస్తోంది. లేకుంటే మరో 15 నెలలు ఆగాల్సి వుంటుంది. ఈలోగా ఎన్నికలకు సమయం ముంచుకొస్తుంది. ఈ ఏడాది డిసెంబర్ మూడో వారానికి వాటిని పూర్తి చేయాలని ఆలోచన చేస్తోంది. వచ్చే ఏడాది జనవరి 26 నుంచి కొత్త జిల్లాలను అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నారు

# కడపలో ఐటీ క్లస్టర్ పార్క్...




**కడప, అక్టోబరు 28, పెన్ పవర్:** ఏపీని పారిశ్రామికంగా అభివ ృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అన్ని ప్రాంతాల అభివ ృద్దే ధ్యేయంగా ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కడపలో ఐటీ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఈ విషయాన్ని కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి వెల్లడించారు. కడపలో ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటు కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని.. ఇప్పటికే భూమిని కూడా గుర్తించినట్లు మాధవిరెడ్డి తెలిపారు. గుర్తించిన భూమిలో మౌలిక సదుపాయాల అభివ ృద్ధిపై స్థానిక కలెక్టర్ను ఆదేశించినట్లు వివరించారు.రాష్టానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడంతో పాటుగా పరిపాలనా పరమైన అనుమతులు కూడా వేగంగా మంజూరయ్యేలా చూస్తోంది. ఈ క్రమంలోనే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకువస్తున్నాయి. దీంతో ఆర్థిక రాజధాని విశాఖపట్నం ఐటీ, ఏఐ హబ్గా రూపుదిద్దుకుంటోంది. అయితే ఇదే సమయంలో రాయలసీమ జిల్లాల్లో అభివ ృద్ధిపైనా ప్రభుత్వం ద ృష్టి సారించింది. ఈ క్రమంలోనే వైఎస్సార్ కడప జిల్లాల ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తోంది. కడపలో ఈ ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవిరెడ్డి వెల్లడించారు. ప్రతిపాదిత ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటుకు కావాల్సిన భూమిని జిల్లా యంత్రాంగం ఇప్పటికే గుర్తించిందని వివరించారు.టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివ ృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తోందని మాధవి రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నాన్ని ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్గా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ఉన్నట్లు వివరించారు. అలాగే తిరుపతి. శ్రీసిటీ, కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్లను ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాలుగా అభివ ృద్ధి చేయనున్నట్లు వివరించారు. కర్నూలు, అనంతపురం సహా మిగతా రాయలసీమ జిల్లాల్లో డిఫెన్స్ , సోలార్ ఎనర్జీ, డ్రోన్ టెక్నాలజీకు సంబంధించిన కంపెనీలు పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లి నియోజకవర్గంలోనూ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. అలాగే రాష్ట్రంలో ఎంపిక చేసిన నియోజకవర్గాలలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కడపలో ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం ప్రాథమికంగా అనుమతులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మాధవి రెడ్డి వెల్లడించారు. ఐటీ కంపెనీలు, స్టార్టప్లు, ఎంటర్ప్రెన్యూయర్లను ఆకర్షించి, ఈ ప్రాంతంలో ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఇనార్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ (ఐటీఈ అండ్ సీ) విభాగం ఇప్పటికే కడప జిల్లా కలెక్టర్ను ఆదేశించినట్లు తెలిపారు. కడపలో ఐటీ పార్కు ఏర్పాటు కోసం గుర్తించిన 10 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించాలని, ప్రతిపాదిత ఐటీ పార్క్లో మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి నిధులు కేటాయించాలని ఆదేశించినట్లు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి వెల్లడించారు.

# అగార్కర్ ఇప్పుడేమంటావ్: రెండు మ్యాచ్‌ల్లో 15 వికెట్లు.. రీ ఎంట్రీ ఫిక్స్ చేసుకోండి!




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ మూడు ఫార్మాట్ లలో జాతీయ జట్టులో స్థానం దక్కిచుకోలేకపోతున్నాడు. ఓ వైపు సెలక్టర్లు షమీ ఫిట్ నెస్, ఫామ్ పై తమకు అనుమానాలు ఉన్నాయని వ్యక్తం చేయగా.. మరోవైపు ఈ సీనియర్ పేసర్ తాను పూర్తి ఫిట్ నెస్ తో ఉన్నా సెలక్టర్లు ఎంపిక చేయట్లేదని నిరాశ వ్యక్తం చేశాడు. దీంతో షమీకి ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీ ఛాలెంజింగ్ గా మారింది. ఈ ఏడాది రంజీల్లో బెంగ్లా తరపున బరిలోకి దిగిన షమీ దుమ్ములేపుతున్నాడు. 35 ఏళ్ళ వయసులో తన బౌలింగ్ తో నిప్పులు చెరిగాడు. ఇప్పటి వరకు రెండు మ్యాచ్ లాడిన షమీ ఏకంగా 15 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. తొలి మ్యాచ్ లో ఉత్తరాఖండ్‌పై బెంగాల్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో షమీ తొలి ఇన్నింగ్స్ లో మూడు.. రెండు ఇన్నింగ్స్ లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. బెంగాల్ గెలుపులో కీలక పాత్ర పోషించిన షమీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మంగళవారం (అక్టోబర్ 28) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గుజరాత్ పై జరిగిన మ్యాచ్ లో మరింత రెచ్చిపోయాడు. 35 ఏళ్ల ఈ పేసర్ తొలి ఇన్నింగ్స్‌లో 44 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా.. రెండో ఇన్నింగ్స్ లో 38 పరుగులిచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

ఓవరాల్ గా రెండు మ్యాచ్ ల్లో 15 వికెట్లు పడగొట్టి సెలక్టర్లకు సవాలు విసిరాడు. షమీ బౌలింగ్ తో గుజరాత్‌ను బెంగాల్ 141 పరుగుల తేడాతో ఓడించింది. సౌతాఫ్రికాతో నవంబర్ 14 నుంచి రెండు మ్యాచ్ ల టెస్ట్ జరగనుంది. ఈ సిరీస్ కు షమీ ఎంపికవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకవేళ షమీని సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కు ఎంపిక చేయకపోతే అతడి కెరీర్ ముగిసినట్టుగానే చెప్పుకోవాలి. మరి సెలక్టర్లు షమీ ప్రదర్శనను పరిగణలోకి తీసుకుంటారో లేదో చూడాలి.

షమీని ఇప్పటికే టీ20 ఫార్మాట్ నుంచి పూర్తిగా పక్కన పెట్టిన సెలక్టర్లు ఇకపై వన్డేల్లోనూ చెక్ పెట్టబోతున్నట్టు పరోక్షంగా హింట్ ఇచ్చేశారు. మూడు ఫార్మాట్ లలో చోటు దక్కించుకోలేకపోతున్న ఈ స్టార్ పేసర్ తన అసహనాన్ని వ్యక్తం చేస్తున్నాడు. తనని ఎందుకు జట్టులో తీసుకోవట్లేదో పరోక్షంగా సెలక్టర్లకు ప్రశ్నించాడు. తాను ఫిట్ గా ఉన్నానని చెబుతూ భారత జట్టు యాజమాన్యంపై విమర్శలు గుప్పించాడు. వాస్తవానికి ఐపీఎల్ లో ఘోరంగా విఫలం కావడం షమీ కెరీర్ పై ప్రతికూల ప్రభావం చూపించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున 9 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. అప్పటికే ఫిట్‌నెస్, ఫామ్ తో ఇబ్బందిపడిన షమీకి ఇంగ్లాండ్ తో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు చోటు దక్కలేదు. ఆ తర్వాత ఆస్ట్రేలియా ఏ సిరీస్ లోనూ ఇండియా ఏ జట్టులో స్థానం దక్కలేదు. ఆ తర్వాత ముగిసిన దులీప్ ట్రోఫీలోనూ కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకొని నిరాశపరిచాడు. ఓవరాల్ గా షమీ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్టుగానే కనిపిస్తుంది.

# సెమీస్ సమరం.. షెడ్యూల్, టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్ వివరాలు!






**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వరల్డ్ కప్ లో నాకౌట్ కు రంగం సిద్ధమైంది. బుధవారం (అక్టోబర్ 29) నుంచి సెమీ ఫైనల్స్ ప్రారంభం కానున్నాయి. అంచనాలకు తగ్గట్టుగా ఆడి ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు సెమీస్ కు అర్హత సాధించాయి. ఆస్ట్రేలియా (13) ఆడిన అన్ని మ్యాచ్ ల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. ఇంగ్లాండ్ (11), సౌతాఫ్రికా (10), ఇండియా (7) వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. షెడ్యూల్ ప్రకారం పాయింట్ల పట్టికలో తొలి స్థానంలో నిలిచిన జట్టు నాలుగో స్థానంలో ఉన్న జట్టుతో సెమీస్ ఆడాల్సి ఉంది.. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్టు మరో సెమీ ఫైనల్లో తలపడతాయి. తొలి సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ బుధవారం (అక్టోబర్ 29) జరుగుతుంది. రేపు గౌహతి వేదికగా బార్సపార క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. ఈ టోర్నీలో ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఇంగ్లాండ్ చేతిలో సౌతాఫ్రికా ఘోరంగా ఓడిపోయింది. మరో సెమీస్ లో ఇండియాతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఈ మ్యాచ్ గురువారం (అక్టోబర్ 30) జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. గ్రూప్ దశలో జరిగిన మ్యాచ్ లో ఇండియాపై ఆస్ట్రేలియా ఉత్కంఠ విజయం సాధించింది. ఆదివారం (నవంబర్ 2) ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

**సెమీ ఫైనల్, ఫైనల్ షెడ్యూల్:**

**తొలి సెమీ ఫైనల్: సౌతాఫ్రికా VS ఇంగ్లాండ్**

అక్టోబర్ 29- బుధవారం- గౌహతి, బార్సపార క్రికెట్ స్టేడియం (మధ్యాహ్నం 3:00 గంటలకు)

రెండో సెమీ ఫైనల్: ఆస్ట్రేలియా VS ఇండియా

అక్టోబర్ 30- గురువారం- నవీ ముంబై, డివై పాటిల్ స్టేడియం (మధ్యాహ్నం 3:00 గంటలకు)

**ఫైనల్ మ్యాచ్:** నవీ ముంబై, డివై పాటిల్ స్టేడియం- నవంబర్ 2 (మధ్యాహ్నం 3:00 గంటలకు)

**టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్, టెలికాస్టింగ్ వివరాలు:**

**లైవ్ టెలికాస్ట్:** స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ మూడు వన్డేలను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది

**లైవ్ స్ట్రీమింగ్:** జియో సినిమా యాప్, వెబ్‌సైట్ లో ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుంది.

# ఫ్యాన్స్‌కి కిక్ ఇచ్చే న్యూస్.. కోహ్లీ రిటైర్మెంట్‌పై నోరు విప్పిన డివిలియర్స్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడతాడో లేదో అనే విషయంలో క్లారిటీ లేదు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ లోనూ కోహ్లీ తొలి రెండు వన్డేల్లో డకౌటై తీవ్రంగా నిరాశపరిచాడు. అయితే మూడో వన్డేలో హాఫ్ సెంచరీ చేసి టచ్ లోకి వచ్చాడు. వరల్డ్ కప్ కు మరో రెండున్నరేళ్ల సమయం ఉంది. ప్రస్తుతం కోహ్లీ వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడడంతో అతడి ఫామ్ పై ఆందోళన ఉంది. ఈ సమయంలో కోహ్లీ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ చెబుతూ డివిలియర్స్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 2027 వన్డే వరల్డ్ కప్ కోహ్లీ ఆడతాడని కన్ఫర్మ్ చేశాడు. కోహ్లీకి డివిలియర్స్ కు మధ్య ఎలాంటి అనుబంధం ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పటికప్పుడు కోహ్లీతో టచ్ లో ఉండే డివిలియర్స్ కు ఈ స్టార్ బ్యాటర్ గురించిన మొత్తం విషయాలు తెలుస్తాయి. తాజాగా కోహ్లీపై డివిలియర్స్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. కోహ్లీ కెరీర్ గురించి డివిలియర్స్ ఒక పోడ్ కాస్ట్ లో మాట్లాడుతూ ఇలా అన్నాడు..”నా అభిప్రాయం ప్రకారం 2027 ప్రపంచ కప్ కోహ్లీ కెరీర్ లో చివరిది అవుతుంది. ఐపీఎల్ విషయానికి వస్తే ఈ కథ భిన్నంగా ఉంటుంది. కోహ్లీ మూడు నుంచి ఐదు సంవత్సరాలు ఐపీఎల్ ఆడొచ్చు. ఐపీఎల్ మూడు నెలల్లో సిద్ధం కావొచ్చు. కానీ వరల్డ్ కప్ నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే వరల్డ్ కప్ కు సిద్ధం కావడం కష్టమైన పని”. అని డివిలియర్స్ అన్నాడు.

వన్డే ప్రపంచ కప్ 2027 లో జరుగుతుంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఈ టోర్నీకి ఆతిధ్యమిస్తున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో వన్డే ఫార్మాట్ కు కూడా గుడ్ బై చెబుతాడనే ఊహాగానాలు వచ్చాయి. అయితే వాటిలో నిజం లేదని కోహ్లీ స్పష్టం చేశాడు. 2023 వన్డే వరల్డ్ కప్ లో సొంతగడ్డపై ఇండియా.. ఆస్ట్రేలియాపై ఓడిపోయింది. ఈ టోర్నీ మొత్తం అద్భుతంగా రాణించిన విరాట్.. 761 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్నాడు. వరల్డ్ కప్ ఫైనల్ ఓటమి కోహ్లీతో పాటు టీమిండియాను తీవ్రంగా కలిచి వేసింది.

## సర్జరీ గురించి శ్రుతి హాసన్ నిజం చెప్తే..

సినిమాల్లోకి వచ్చే హీరో హీరోయిన్లు మరింత ఆకర్షణీయంగా కనిపించేందుకు చిన్న చిన్న సర్జరీలు చేసుకోవడం ఎప్పట్నుంచో ఉన్నదే. కొందరు ఈ విషయంలో ఓపెన్‌గా నిజాలు చెబుతారు. కొందరు దాపరికం పాటిస్తారు. కానీ కెరీర్ ఆరంభమైనపుడు.. తర్వాత లుక్స్ చూస్తే మార్పు స్పష్టంగా తెలిసిపోతుంది. బాలీవుడ్ హీరోయిన్లలో ముఖం మీద కత్తి గాటు పడని తక్కువమందే అని చెప్పాలి. ఇలాంటి సర్జరీలు చేయించుకుని అందాన్ని దెబ్బ తీసుకున్న వాళ్లు కూడా ఉన్నారు.

సౌత్ నుంచి వెళ్లి బాలీవుడ్‌లో కూడా సినిమాలు చేసిన శ్రుతి హాసన్ సైతం కెరీర్ ఆరంభంలోనే కాస్మొటిక్ సర్జరీ చేయించుకుంది. కెరీర్ మొదట్లో చేసిన లక్, అనగనగా ఒక ధీరుడు చిత్రాలతో పోలిస్తే తన లుక్‌లో మార్పు స్పష్టంగా గమనించవచ్చు. ఐతే తాను కాస్మొటిక్ సర్జరీ చేయించుకున్న విషయాన్ని శ్రుతి ఏమీ దాచిపెట్టలేదు. కానీ నిజం బయటపెట్టినందుకు తాను తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వచ్చిందని, జనం దారుణమైన మాటలు అన్నారని ఒక ఇంటర్వ్యూలో శ్రుతి వాపోయింది.

“నేను కాస్మొటిక్ సర్జరీ చేయించుకున్న విషయాన్ని దాచిపెట్టలేదు. దాని గురించి ఓపెన్‌గానే చాలాసార్లు మాట్లాడాను. కానీ దీని మీద చాలామంది నెగెటివ్ కామెంట్లు చేశారు. ఈమె ప్లాస్టిక్ సర్జరీల దుకాణం.. అంటూ విమర్శలు చేశారు. నిజాయితీగా ఉన్నందుకు నేను చెల్లించిన మూల్యం అది. కానీ ఏం చేశానో.. ఎలా చేశానో నాకు మాత్రమే తెలుసు.

మనం మన పనిలో అయినా.. వ్యక్తిగత జీవితంలో అయినా.. ప్రేమలో ఉన్నప్పుడైనా నిజం మాట్లాడితే వేలెత్తి చూపేవాళ్లే ఎక్కువగా ఉ:టారు. అయినా ఎవరు ఏమనుకుంటారో అని పట్టించుకోకుండా నేను నాలా ఉండడానికే ప్రయత్నిస్తా” అని శ్రుతి చెప్పింది. తాను సౌత్ సినిమాలతో పాటు బాలీవుడ్‌లోనూ నటించానని.. కానీ సౌత్‌లో స్టార్లు చాలా వినయంగా, గౌరవభావంతో ఉంటారని.. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తారని.. వాళ్ల లైఫ్ స్టైల్ కూడా సింపుల్‌గా ఉంటుందని శ్రుతి అభిప్రాయపడింది.



# బాబి మద్యం మానేయకపోతే..!





అలవాట్లు సరిగా లేకపోతే, క్రమశిక్షణ అనేదే లేకపోతే పరిశ్రమ అస్సలు సహించదు. అలాంటి వారిని దరిదాపుల్లోకి కూడా రానివ్వరు. అది పరిశ్రమ వ్యక్తుల స్వభావం. ఈ విషయాన్ని గ్రహించలేక చతికిలబడ్డాడు బాబి అలియాస్ బాబి డియోల్. ధర్మేంద్ర వారసుడిగా అతడు పెద్ద స్థాయికి ఎదగాల్సినవాడు. కానీ అలవాట్ల కారణంగా, క్రమశిక్షణా రాహిత్యం కారణంగా, విజయాలు అందుకోలేక అతడు రేసులో వెనకబడ్డాడు. దశాబ్దం పైగా అతడు పూర్తిగా ఇంటికే పరిమితమయ్యాడు. అదే సమయంలో మత్తుకు బానిసయ్యాడు. ఆల్కహాలిక్ గా మారాడు. ఇంట్లో భార్య ఇచ్చే డబ్బులతో జీవించానని తెలిపాడు. ఇటీవల అతడు తన తప్పులన్నిటినీ ఒప్పుకుంటున్నాడు. ఇప్పుడు కూడా తాను ఆల్కహాల్ మానేశాక సంబంధాలు మెరుగయ్యాయని అంగీకరించాడు. తన అలవాట్లలో వచ్చిన మార్పు ఈ మేలు చేసిందని అన్నాడు. ఇటీవల మద్యం మానేయడం జీవితాన్ని మార్చేసిందని అన్నాడు. కొందరికి బానిసయ్యే స్వభావం జన్యువుల్లోనే ఉంటుందని కూడా బాబి అన్నాడు. నేను తాగుడు మానేసాక మంచి వాడిని అయ్యాను. ప్రతి ఒక్కరితో నాకు సంబంధాలు మెరుగయ్యాయి అని తెలిపాడు.

అలాగే బాబికి యానిమల్ పునర్జన్మనివ్వగా, ఇటీవలే ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన %-%ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్%-% నటుడిగా మంచి పేరు తెచ్చింది. ఈ సిరీస్ మేకింగ్ విషయంలో ఆర్యన్ ఖాన్ పనితనంపై బాబి ప్రశంసలు కురిపించాడు. అతడి తండ్రి సూపర్ స్టార్ అయినా కానీ, ఆ నీడ పడకుండా తనను తాను ప్రత్యేకంగా ఆవిష్కరించుకోవడానికి సాహసం చేసాడని ఆర్యన్ ని ప్రశంసించాడు. ఆర్యన్ ధైర్యానికి హ్యాట్సాఫ్ చెప్పాడు. బాబి తదుపరి కొన్ని వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. సందీప్ వంగా %-%యానిమల్ పార్క్%-% చిత్రంలోను నటించాల్సి ఉంది. ఇటీవల తెలుగు, తమిళ చిత్రాలకు బాబి అధిక ప్రాధాన్యతను ఇస్తున్న సంగతి తెలిసిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com